




నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

గురువారం 22-5-2025 పేజీలు: 16


# స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ పరం కానివ్వం





- స్టీల్‌ప్లాంట్‌కు బీజేపీ శనిలా దాపురించింది
- స్టీల్‌ప్లాంట్ భూములను లాక్కునేందుకు కుట్ర
- ఉద్యోగులు వేదన పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం
- ఆమరణ నిరాహార దీక్ష శిబిరంలో పీసీసీ చీఫ్ షర్మిల ఆగ్రహం

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)

కాంగ్రెస్ పార్టీ విశాఖలో నిర్మించిన స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం కాకుండా చూస్తామని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల స్పష్టం చేశారు. విశాఖపట్నంలోని పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడం, ప్లాంటును ప్రైవేటీకరణ దిశగా ముందుకు తీసుకు వెళుతున్న నేపథ్యంలో వీటిని అడ్డుకునేందుకు షర్మిల ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. బుధవారం ప్లాంట్ ఆవరణలో ఆమె ఈ నిరాహార దీక్షను ప్రారంభించారు. దీక్షా శిబిరం నుంచి ఆమె మాట్లాడుతూ కార్మికుల బాధలలో పాలుపంచుకోవడానికి తాను ఇక్కడికి వచ్చానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ ను నిర్మించిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు కష్టంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఆదుకుంటుంది షర్మిల ఈ సందర్భంగా చెప్పారు.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ కర్మాగారానికి రెండు వేల కోట్ల రూపాయలు నష్టం వస్తే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆ నష్టాన్ని భర్తీ చేశారని ఆమె గుర్తు చేశారు. మూడు మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్రారంభమైన ఈ స్టీల్ ప్లాంట్ నేడు ఏడు మిలియన్ టన్నుల ఉత్పత్తికి చేరుకుందని ఆమె చెప్పారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం చొరవతో స్టీల్ ప్లాంట్ లో అనేకమందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని అని గుర్తు చేశారు. స్టీల్‌ప్లాంట్‌కు (తరువాయి 2వ పేజీలో)

## ప్లాష్.. ప్లాష్.. షర్మిల అరెస్టు

నిరాహార దీక్ష చేస్తున్న పీసీసీ చీఫ్ షర్మిలను పోలీసులు అరెస్టు చేసి.. స్టేషన్‌కు తరలించడంతో కార్యకర్తలు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.

# దసరాకు టిడ్కో ఇళ్లు ఇస్తాం



- ఎయిర్‌పోర్ట్‌ను అనుసంధానం చేస్తూ 22 కొత్త రహదారులకు ప్రణాళికలు
- అక్టోబర్ 1న విశాఖ మెట్రోకు శ్రీకారం
- వచ్చే నెలాఖరుకు రూ.834 కోట్లతో అమృత్ పథకం పనులకు చర్యలు
- మీడియాతో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

భోగాపురం ఎయిర్‌పోర్ట్ వచ్చే ఏడాది ప్రిల్ నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. బుధవారం వీఎంఆర్‌డీఏ సమావేశ మందిరంలో ఆయన ప్రజాప్రతినిధులు, అధికారులతో ఉత్తరాంధ్ర అభివద్ధిపై సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయాన్ని అనుసంధానం చేస్తూ 22 రోడ్లు ప్రతిపాదించినట్లు తెలిపారు. వీటిలో 15 రోడ్లకు టెండర్ల దశలో ఉన్నాయని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన విశాఖ మెట్రో పనులకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. మూడేళ్లలో మెట్రో ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

### 2014-19 మధ్య రూ.3 వేల కోట్ల టిడ్కో బకాయిలు

2014-2019 మధ్య విశాఖలో 7 లక్షల టిడ్కో ఇళ్లను ప్రతిపాధించామని నిర్మాణాలు ప్రారంభించామని తెలిపారు. అప్పటి బకాయిలు రూ.3 వేల కోట్ల వరకు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం 2.5 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపట్టిందన్నారు. ప్రస్తుతం అన్ని ఇళ్ల నిర్మాణాలకు మరో రూ.4 వేలు అవసరమని, బకాయిలతో కలిపి రూ.7 వేల కోట్లు వెచ్చించాల్సి ఉందన్నారు. ఈ దసరాకు తొలి దశలో కొన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. రూ.834 కోట్లతో అమత్ పథకంలో భాగంగా 80 నుంచి 90 శాతం ప్రజలకు మంచి నీటి కుళాలు అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విశాఖలో రూ.కోటి మంది జనాభాను కలుపుతూ సెమీ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. దీనికి డీపీఆర్ తయారు చేసేందుకు కన్సల్టెంట్ నియామకానికి టెండర్లను ఆహ్వానించినట్లు వివరించారు. (తరువాయి 2వ పేజీలో)

# టీడీపీ జనసేన మాటల యుద్ధం






- జనసేన ఎమ్మెల్యేలకు టీడీపీ ఇన్‌ఛార్జిల మధ్య బాహా బాహీ
- అలిగి వెళ్లిపోయిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- బ్రతిమిలాడి తీసుకొచ్చిన పల్లా శ్రీనివాస్
- మంత్రి నారాయణ సమీక్షలో భగ్గుమన్న విబేధాలు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

విశాఖ ఉమ్మడి జిల్లాలో కొంతమంది ఎమ్మెల్యే లకు, టీడీపీ సమన్వయ కర్తలకు మధ్య ఏ మాత్రం పొసగడం లేదు. వీళ్ళ మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గున మండే పరిస్థితి వుంది. బుధవారం వీఎంఆర్డిఏలో జనసేనకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు బహిరంగంగానే టీడీపీ సమన్వయకర్తలపై బాహా బాహీలకు దిగారు. సమన్వయ కర్తలను ఈ సమావేశానికి ఎందుకు పిలిచారు అంటూ పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అభ్యంతరం పెట్టారు. మేము మాత్రం ప్రజలకు జవాబు దారులం కాదా అంటూ (తరువాయి 2వ పేజీలో)

## విశాఖ ఖ్యాతిని పెంచేలా
# యోగా దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ స్థాయిలో విశేషమైన గుర్తింపు కలిగిన విశాఖ మహా నగరం ప్రాశస్త్యాన్ని, విశిష్టతను, ఖ్యాతిని రెట్టింపు చేసేలా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను అందరం కలిసి కట్టుగా విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం స్థానిక ఆర్కే బీచ్ వద్ద జరిగిన యోగాంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లు వేపాడ చిరంజీవిరావు, గణబాబు, నగర మేయర్ పీలా శ్రీనివాస్, (తరువాయి 2వ పేజీలో)

# ప్రధాని పర్యటన ఏర్పాట్లపై హోం మంత్రి అనిత సమీక్ష



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** వచ్చే నెల 21వ తేదీన విశాఖలో జరగనున్న అంతర్జాతీయ యోగా డే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటున్న నేపథ్యంలో అధికారులు చేస్తున్న ఏర్పాట్లపై రాష్ట్ర హోంమంత్రి అనిత బుధవారం సమీక్షించారు. జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్ తో కలిసి ఆమె బీచ్ రోడ్ లో యోగా వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సహా పలువురు ప్రముఖులు పాల్గొంటున్న ఈ కార్యక్రమానికి సంబంధించినభద్రతా ఏర్పాట్లపై మంత్రి అనిత అధికారులకు పలు సూచనలు చేశారు. యోగ డే కు జనం భారీగా రానున్న నేపథ్యంలో తీసుకోవాల్సి జాగ్రత్తలు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రధాని విజయవంతం చేయడంలో అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా పని చెయ్యాలని హోం మంత్రి ఆదేశించారు.

## పలు వార్డులలో అభివృద్ధి పనులకు

# మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, మే 21, మేజర్ న్యూస్ :** విశాఖ నగర అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ 5వ జోన్ పరిధిలోని 50, 51 వార్డులలో పలు అభివృద్ధి పనులకు ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు, ఆయా వార్డుల కార్పొరేటర్లు వావిలిపల్లి ప్రసాదు, రెయ్యి వెంకటరమణ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా 50వ వార్డు పరిధిలోని మురళి నగర్ వాకర్స్ పార్క్ అభివృద్ధి పనులకు, మాధవధార సాయిరాం నగర్ కొండం ప్రాంతాలలో జీవీఎంసీ నిధుల నుండి సుమారు రూ . 58.90 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. అలాగే 51 వ వార్డు భీమ్ నగర్ లో జీవీఎంసీ నిధుల నుండి సుమారు రూ . 16.20 లక్షల అంచనా వ్యయంతో సామాజిక భవన నిర్మాణానికి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. వార్డులలో ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గం పనిచేస్తుందని ప్రజలకు సంక్షేమం తో పాటు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం చేపడతామని, ఉత్తర నియోజకవర్గం లోని ప్రతి వార్డుపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని శాసన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, ఉప కార్య నిర్వహక ఇంజనీరు భరణి, సహాయక ఇంజనీర్లు సతీష్, రత్నాకర్, పలువురు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ పరం కానివ్వం

సొంత గనులు ఉండాలని భావించిన తన తండ్రి రాజశేఖర్ రెడ్డి అనంతపురంలో గనులను గుర్తించి ట్రైపార్టీ అగ్రిమెంట్ కూడా చేసుకున్నారని, అయితే ఆ అగ్రిమెంట్ అమల్లోకి వచ్చేలోగా రాజశేఖర్ రెడ్డి మరణించారని, ఆయనే జీవించి ఉంటే స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు వచ్చేవని షర్మిల చెప్పారు. 2014 వరకు స్టీల్ ప్లాంట్ లాభాల్లో నడిచిందని, సంవత్సరానికి 1000 కోట్ల రూపాయల లాభాలను అర్ధించిన స్టీల్ ప్లాంట్ కు 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి శనిలా దాపురించిందని షర్మిల వ్యాఖ్యానించారు. మనిషిలోని ఒక్కొక్క అవయవాన్ని తీసేసి ఊపిరి ఎలా ఆపేస్తారో అదే విధంగా స్టీల్ ప్లాంట్ ఊపిరిని తీసేందుకు బిజెపి కుట్రలు పన్నుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కుక్కని చంపాలంటే దానికి పిచ్చెక్కిందని ప్రచారం చేసి జనాలతో ఆ కుక్కని ఎలా చంపిస్తారో అదే ఫార్ములాను స్టీల్ ప్లాంట్ విషయంలో ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తోందని షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ ను అదాని, జిందాల్కు అమ్మేయాలన్న ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయని ఆమె అన్నారు. ఇందులో భాగంగానే స్టీల్ ప్లాంట్ కు ముడిసరుకు లభ్యం కాకుండా చేస్తోందని షర్మిల అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెఇల్ లో విలీనం చేయకుండా మోడీ ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తోందని షర్మిల ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ ను ఒక పక్క ప్రైవేటీకరణ చేస్తూనే ఈ పరిశ్రమకు ఉన్న నాలుగు లక్షల కోట్ల రూపాయలు విలువైన భూమిని కైవసం చేసుకునేందుకు కూడా మోడీ ప్రభుత్వం పథక రచన చేస్తోందని ఆమె ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ ఈరోజు 28 వేల కోట్ల రూపాయలు అప్పుల్లో ఉండటానికి బిజెపి ప్రభుత్వం కారణమని షర్మిల ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే స్టీల్ ప్లాంట్ ను అన్ని విధాల ఆదుకునేదని ఆమె అన్నారు. స్టీల్ ప్లాంట్ ఇచ్చిన వారిని రోడ్డును పడేసి ఇప్పుడు ఆ భూములను లాక్కొని వారి పొట్ట కొట్టడానికి కూడా బిజెపి వెనుకాడటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 2021లో స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేస్తామంటూ బిజెపి నేతలు చెప్పారని... ఆ తర్వాత ఎన్నికల్లో నాయకులంతా వచ్చి స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాదని నమ్మించి ఓట్లు వేయించుకున్నారని, అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో వెనక్కి తగ్గేది లేదంటూ ప్రకటించడం చూస్తే బిజెపి ఇది గుండా? బండ అని షర్మిల ప్రశ్నించారు. అంతేకాదు స్టీల్ ప్లాంట్ విషయంలో మోడీ ప్రభుత్వం కార్మికులతో మైండ్ గేమ్ ఆడుతోందని, దీని పట్ల కార్మికులు అప్రమత్తతో వ్యవహరించాలని షర్మిల సూచించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఇటీవల 11 వేల కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటించిందని అందులో 8000 కోట్ల రూపాయలను తొలి విడత విడుదల చేసి మిగిలిన మొత్తాన్ని ఇవ్వాలంటే 2000 మంది కార్మికులను తొలగించాలంటూ షరతు విధించడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు

### కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి

విశాఖ స్టీల్ కార్మికులు రోడ్డున పడుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని షర్మిల ఆరోపించారు. కనీసం ఆయన స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఈ విషయంలో మౌనం వహించటం శోచనీయమని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల ఓట్లతో గెలిచిన ప్రభుత్వం ఇప్పుడు వీరికి సమాధానం చెప్పాలి అని షర్మిల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ స్టీల్ ప్లాంట్ కు చెందిన వివిధ యూనియన్ల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దసరాకు టిడ్కో ఇళ్లు ఇస్తాం

విశాఖ మాస్టర్‌ప్లాన్ రూపకల్పనకు ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించి వాటికి అనుగుణంగా 150 రోజుల్లో బహత్తర ప్రణాళికను సిద్ధం చేస్తామన్నారు.

### ఆదాయం అంతా అప్పులకే ..

రాష్ట్రానికి వచ్చిన ఆదాయం అంతా అప్పులు, వాటి వడ్డీలకే పోతోందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని ఆరోపించారు. అయినప్పటికీ ఏ ప్రాజెక్టు ఆగకుండా ముందుకు తీసుకువెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని, ఆ దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో విశాఖ, విజయనగరం, అనకాపల్లి జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు..

# టీడీపీ జనసేన మాటల యుద్ధం

పెందుర్తి టీడీపీ సమన్వయ కర్త గండి బాబ్జీ ఎదురు తిరిగారు. వెంటనే యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కూడా తన నియోజకవర్గానికి చెందిన సమన్వయ కర్త ప్రగడ నాగేశ్వరరావు ను పిలవడం పట్ల అభ్యంతరం తెలుపుతూ గట్టిగా కేకలు వేశారు. మీరు కూడా వస్తే మేము సగం ఎమ్మెల్యేలం అనుకుంటున్నారా? అంటూ వీరంగం చేశారు. దీన్ని బట్టి టీడీపీ సమన్వయ కర్తల పరిస్థితి ఏ విధంగా ఉందో తెలుస్తోందని టీడీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. విశాఖలో టీడీపీ వర్సెస్ జనసేన మధ్య మాటల యుద్ధం మొదల్కెంది. రాష్ట్ర మంత్రి నారాయణ సమీక్షా సమావేశంలోనే జనసేన ఎమ్మెల్యేలు...టీడీపీ నియోజక వర్గ ఇన్‌ఛార్జిల మధ్య వాగ్వాదం తారా స్థాయికి చేరింది. అధికారుల పోస్టింగ్‌లలో తమ సిఫార్సులకు ప్రాధాన్యం ఇవ్వాలన్న జనసేన ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయకుమార్‌ల మాటలపై టీడీపీ ఇన్‌ఛార్జిలు గండి బాబ్జీ, ప్రగఢ నాగేశ్వరరావులు ఎదురు తిరిగారు. అలాగైతే నియోజక వర్గాల్లో మరి మా పరిస్థితేంటని టీడీపీ ఇన్‌చార్జ్‌ల ప్రశ్నించారు. నియోజక వర్గాల్లో టీడీపీ ఇన్‌చార్జ్‌ల పెత్తనం తగ్గించాలని జనసేన నేతలు డిమాండ్ చేశారు. దీనిపై టిడిపి నేతలు గండిబాబ్జి, నాగేశ్వరరావులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ మాటల యుద్దానికి దిగారు. ఒక దశలో జనసేన ఎమ్మెల్యే విజయ్ కుమార్ అదే నియోజక వర్గ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పరిస్థితి చేజారకముందే టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌రాజు జోక్యం చేసుకుని ఎమ్మెల్యేలకే ప్రాధాన్యం ఉంటుందని హామీ ఇచ్చారు. టీడీపీ, జనసేనల మధ్య మాటల యుద్దాన్ని చూసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు అక్కడి నుంచి జారుకునే ప్రయత్నం చేశారు. అలా వెళ్లిపోతే మీడియా రకరకాలుగా వ్యాఖ్యానిస్తుందని పల్లా శ్రీనివాస్ బ్రతిమిలాడి తీసుకొచ్చారు. ఈ వాగ్వాదాలు ముందు ముందు ఎలాంటి రచ్చ చేస్తాయోనని ఇరు వర్గాల నేతలు అనుకుంటున్నారు.

# యోగా దినోత్సవ వేడుకలు




జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జేసీ మయూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా జరిగిన ప్రారంభోత్సవ వేడుకలో చిన్నారులు వేసిన ఆసనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### విశాఖకు గర్వకారణం: ఎమ్మెల్సీ చిరంజీవిరావు

విశాఖ వేదికగా యోగా దినోత్సవ వేడుకలు జరగటం మనందరికీ గర్వకారణమని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పేర్కొన్నారు. యోగా ఎన్నో మానసిక రుగ్మతలకు, సమస్యలకు విరుగుడులాంటిదని, అందరికీ మంచి ఆరోగ్యాన్ని అందించడానికి దోహదపడుతుందని అన్నారు.

### విశాఖకు ప్రపంచ పటంలో చెరిగిపోని ముద్ర: గణబాబు

ప్రపంచ నగరాల్లో విశాఖకు ఇప్పటికే ప్రత్యేక స్థానం ఉందని, జూన్ 21న జరగబోయే వేడుకల ద్వారా ప్రపంచ పటంలో ఈ నగరానికి చెరిగిపోని ముద్ర సొంతమవుతుందని ప్రభుత్వ విప్ గణబాబు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోజూ యోగా చేస్తారని, అందుకే వారు ఆరోగ్యంగా ఉంటున్నారని, ఉదయం నుంచి రాత్రి ఉత్సాహంగా ఉంటారని, ప్రజలందరూ కూడా ఈ ప్రక్రియను అనుసరించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

### అందరి భాగస్వామ్యంతో
### నెల రోజుల పాటు యోగా : జిల్లా కలెక్టర్

యోగ వేడుకను రికార్డు స్థాయిలో నిర్వహించేందుకు అందరినీ సిద్ధం చేస్తున్నామని, దీనిలో భాగంగా టీఓటీలకు, వారి ద్వారా మిగిలిన వారికి యోగా శిక్షణలు అందించేందుకు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా ద్వారా సర్టిఫికేట్లు అందజేసేందుకు, తదుపరి ప్రక్రియలు నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేశామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ప్రజలంతా ఈ నెల రోజులు జరిగే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని, అంతర్జాతీయ యోగా వేడుకలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

### షెడ్యూల్ ఇలా

మే 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు మాసోత్సవాలు జరుగుతాయని, జూన్ 21న ప్రధాన కార్యక్రమం జరుగుతుందని, దానిలో దేశ ప్రధాని, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, ప్రముఖులు భాగస్వామ్యం అవుతారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందిని, ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో సుమారు 5 లక్షల మందిని భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సాగర తీరంలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి, భోగాపురం మీదుగా శ్రీకాకుళం వరకు వేడుక సాగుతుందని వివరించారు. మే 21 నుంచి జూన్ 15 వరకు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామని, జూన్ 16 నుంచి 21వ తేదీ వరకు గుర్తించిన ప్రాంతాల్లో డెమానిస్ట్రేషన్ ఉంటుందని స్పష్టం చేశారు.




## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం రేషన్ డీలర్ల హర్షాతిరేకం



**కె. కోటపాడు, మే 21, మేజర్‌న్యూస్:** ఇంటింటికి రేషన్ సరుకులు పంపిణీ వ్యవస్థను రద్దుచేసి యధావిధిగా రేషన్ సరుకులు పంపిణీ డీలర్లకు అప్పగించినందుకు రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కె.కోటపాదులో బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం మండల రేషన్ డీలర్ సంఘం అధ్యక్షుడు గాలి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. గత వైసిపి ప్రభుత్వం లో రేషన్ డీలర్లకు అన్యాయం చేసి ఇంటింటికి సరుకులు పంపిణీ కార్యక్రమంతో డీలర్లకు పూర్తి నష్టం వాటిల్లిందని గాలి కోటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న రేషన్ డీలర్లు అందరూ పాల్గొన్నారు.

## సంపద తయారీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

**– డిపిఓ ఆర్ శిరీష రాణి**



**మునగపాక, మే 22, మేజర్‌న్యూస్:** మండలంలో మునగపాక తిమ్మరాజుపేట గ్రామపంచాయతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను జిల్లా గ్రామపంచాయతీ అధికారిని ఆర్ శిరీష రాణి బుధవారం పర్యవేక్షించారు, ఈ కార్యక్రమంలో ఏఓపిఆర్డి పి ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు పి నాగేశ్వరరావు, ఎస్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## నేడు అభయాంజనేయ జయంతి



**మునగపాక, మే 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక సంతబయల ప్రసిద్ధి చెందిన శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి సందర్భంగా గురువారం ఉదయం నుంచి ప్రత్యేకమైన అభిషేకములు, పంచామృత అభిషేకములు, లక్ష తులసి పత్రి పూజ, అనంతరం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు కాండ్రేగుల మణికంఠ, శరగడం జగన్ ,ఆడారి గోవిందా, తదితరులు తెలిపారు.

# ఉపాధి ఉసురు తీస్తున్న కేంద్ర ప్రభుత్వం

## – కూలీలకు పది వారాలుగా బిల్లులు నిల్లు
## – రాష్ట్రాల హక్కులకు మంగళం పాడే దిశగా సంస్కరణలు



**దెవరాపల్లి, మె 21, మెజరన్యూస్:** జాతియ గ్రామిణ ఉపాధి హామీ పథకం చట్టానికి కేంద్రం ప్రభుత్వ ఉసురు తీస్తూ చట్టానికి తూట్లు పొడుస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. వెంకన్న ఆరోపించారు. ఇప్పటి వరకు పది వారాలు నుండి బిల్లులు చేల్లించకుడా కూలీలు పోట్టకోడుతుందని ప్రస్తుతం రాష్ట్రాల అజమాయిషీలో ఉన్న ఈ పథకం నిర్వహణ పూర్తిగా కేంద్రం చేతికి వెళ్లనుందని, ఇకపై పనుల కల్పన, అంచనాల ప్రక్రియను కేంద్రమే పర్యవేక్షించనుందని వెంకన్న పేర్కొన్నారు. దీనికి సంబంధించి బుధవారం అయన ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు 100 రోజుల ఉపాధికి గ్యారెంటీ కల్పించాలని, ఉన్న ఊళ్లోనే పనులు కల్పించాలనే డిమాండ్లతో దేశవ్యాప్తంగా ఎన్నో పోరాటాలు వామపక్ష, ప్రజా సంఘాలు ఒత్తిడితో యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. దీనిపై 2005లో చట్టం రూపొందించిందన్నారు. ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్ల ద్వారా పనులు కల్పించేలా చేసిందని అన్నారు. ఏపీఓ, ఎంపీడీఓలకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించి పనుల కల్పన నుంచి, బిల్లుల చెల్లింపుల వరకూ అన్నీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోనే నడిచేలా చర్యలు తీసుకుందని తెలిపారు. ఏదైనా గ్రామంలో కూలీలకు పనులు కల్పించాలంటే ఆయా గ్రామ పంచాయతీలు సామూహికంగా ఒక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులను గుర్తించే వెసులు బాటు కల్పించారని తెలిపారు. దీనినే సెల్ఫ్ ఆఫ్ వర్క్స అంటారని తెలిపారు. దీనిని గ్రామ కార్యదర్శి నిర్వహించాలి. ఉపాధి హామీ చట్టం–2005 ప్రకారం గుర్తించిన పనులను గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ తీర్మానాల అనంతరం మంజూరు చేయాలి. ఇప్పటి వరకూ ఇదే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పుడు కేంద్రం ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన యాప్ తో ఇవన్నీ కనుమరుగు కానున్నాయని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా కేంద్రం తన ఆధీనం లోకి తీసుకునేందుకు యుక్త ధార పేరిట సరికొత్త మొబైల్ యాప్ తీసుకోస్తుందన్నారు. దీని ద్వారా దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పనులను తన అజమాయిషీలో నిర్వహించేందుకు కేంద్రం సర్వం సిద్ధం చేసిందని తెలిపారు. ఏ రాష్ట్రంలో ఎలాంటి పనులు జరుగుతున్నాయి, ఏ ప్రాంతంలో ఏపని ఎప్పుడు పెట్టాలి, అంచనాలు ఎలా వేయాలి, బిల్లులు చెల్లింపులు ఎలా జరగాలనే అంశాలన్నింటినీ ఈ యాప్ ద్వారా ఢిల్లీలో కూర్చునే కేంద్ర ప్రభుత్వ అధికారులు నిర్ణయించే అవకాశం కలుగు తుందని తెలిపారు. ఆర్థిక సంవత్సరం మొత్తానికి అవసరమైన లేబర్ బడ్జెట్‌కు ఆమోదం తెలుపుతుందని అన్నారు. కూలీలు చేయాల్సిన పనులన్నీ కేంద్రమే గుర్తించి పనులు చేపట్టిన కూలీలకు కేంద్రమే నేరుగా బిల్లులు చెల్లిస్తుందని అన్నారు. యుక్తధార మొబైల్ యాప్ వినియోగం ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. తోలి దశలో జిల్లా వ్యాప్తంగా మండలానికో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం రెండో దశలో జిల్లాలోని అన్ని గ్రామాల్లోనూ దీనిని అమల్లోకి తెస్తుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో మోడల్ గ్రామాలగా ఎంచుకోని పనులు చేయిస్తుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఉపాధి పథకం ద్వారా కేటాయించే మేటిరియల్ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మురుగు కాలువలు, ఇతర భవన నిర్మాణ పనులు చేపడుతున్నారని తెలిపారు. ఈ యాప్ ద్వారా కేంద్ర పర్యవేక్షణ మొదలైతే భవిష్యత్తులో ఈ పనులన్నీ చేసే వీలుండదని అన్నారు. ఈ పథకంలో పని చేస్తున్న ఉద్యోగులు ఎవరి పర్య వేక్షణలో విధులు నిర్వహించాలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని తెలిపారు. అయితే అవినీతి నిర్మూలనకే ఈ యాప్ తెచ్చామని కేంద్రం గోప్పలు చేప్పుకుంటుందని తెలిపారు. అవినీతి నిర్మూలించాలంటే దానికి తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలి తప్ప, కేంద్రం ఆధీనంలోకి తీసుకోవడ మేమిటని ప్రశ్నించారు. దీని వలన పనుల కల్పన పూర్తిగా తగ్గిపోతాయని తెలిపారు. ఈ యాప్ వలన ఉపాధి హామీ పథకం పై రాష్ట్రాలు తమ హక్కులను పూర్తిగా కోల్పోవడం జరుగుతుందని అగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా బిల్లులు చేల్లింపులు చేయక పోవడం నిధులు కోరత విధించడం వంటి చర్యలకు పూనుకుంటుందని తెలిపారు. ఇప్పుడు కోత్త మెలికలు పెట్టి ఉపాధి ఉసురు తీయాలని చూస్తుందని, వెంటనే పది వారాలుగా చేల్లించని బకాయిలు వెంటనే చేల్లించాలని, దీనిపై కూలీలతో ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున అందోళన చేస్తామని వెంకన్న స్పష్టం చేశారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**దేవరాపల్లి, మే 21, మేజర్‌న్యూస్:** ఇంటింటికి రేషన్ సరుకులు పంపిణీ వ్యవస్థను రద్దుచేసి యధావిధిగా రేషన్ సరుకులు పంపిణీ డీలర్లకు అప్పగించినందుకు రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేవరాపల్లి లోని వెత్సా రమేష్ మిల్లు వద్ద బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమం మండల రేషన్ డీలర్ సంఘం అధ్యక్షుడు సిహెచ్ స్వామి నాయుడు, కార్యదర్శి వెత్సా రాజేష్ ఆధ్వర్యంలో జరిగింది. గత వైసిపి ప్రభుత్వం లో రేషన్ డీలర్లకు అన్యాయం చేసి ఇంటింటికి సరుకులు పంపిణీ కార్యక్రమంతో డీలర్లకు పూర్తి నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న రేషన్ డీలర్లు అందరూ పాల్గొన్నారు.


## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

351/2025/SA/తేది 12-05-2025

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు కుమారి కురెళ్ళ రమా సత్యకుమారి, తండ్రి: కాశీ విశ్వనాధరావు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వే నెం. | ప్లాట్ నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 71-2D2B | 100 | 297 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' (NOC) మంజూరు చేయుటకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో,ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లాకు సి.ఎస్.ఆర్ నిధులు



**విజయనగరం బ్యూరో, మే 21, మేజర్ న్యూస్ :** జిల్లా లో అభివృద్ధి కార్యక్రమాల కోసం సి.ఎస్.ఆర్. క్రింద నిధులు సమకూర్చేందుకు పలు కంపెనీలు ముందుకు వచ్చాయి. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ చొరవ తో అనేక అభివృద్ధి కార్యక్రమాల కోసం సి.ఎస్.ఆర్ నిధులు కేటాయించడం జరిగింది. ప్రధానంగా విద్య, వైద్య రంగాలకు నిధులు కేటాయించడం జరిగింది. న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు మెడికల్ కళాశాల లో మెడికల్ ఎక్విప్మెంట్ కోసం కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా పూసపాటి రేగ మండలం కు చెందిన నడిపల్లి, చింతపల్లి గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు కోసం 54.50 లక్షల రూపాయలను కూడా ఈ కంపెనీ మంజూరు చేసింది. భారత్ డైనమిక్ లిమిటెడ్ కంపెనీ క్లాస్ రూమ్ ప్రాజెక్ట్ కోసం 37 ప్రభుత్వ పాఠశాల లకు కోటి రూపాయలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల కోసం 14.50 లక్షలు, గజపతినగరం ఏరియా ఆసుపత్రిలో మెడికల్ ఎక్విప్మెంట్ కోసం 7.16 లక్షల రూపాయలను మంజూరు చేసింది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా నడపబడుచున్న బ్లడ్ బాంక్ కు జనరేటర్ కోసం 11.34 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. బదిర బాలికల కోసం 45 బంకర్ బెడ్స్ ను , 4 ఆర్.ఓ ప్లాంట్ లను కూడా మంజూరు చేయడం జరిగింది. చంపావతి నదీ పరివాహిక ప్రాంతంలో నున్న నెల్లిమర్ల, గరివిడి, గుర్ల, మెరక ముడిదాం మండలాల్లో గల 40 చెరువుల అభివృద్ధికి 15 కోట్ల రూపాయలను యాక్సిస్ బాంక్ సి.ఎస్.ఆర్ క్రింద మంజూరు చేసింది.

## సోమలింగాపురం లో డాక్టర్ రెడ్డీస్ రిక్రూట్మెంట్ డ్రైవ్





**మెరకముడిదాం మే 21 మేజర్ న్యూస్:** నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీ సమ్మిట్ పేరుతో రిక్రూట్మెంట్ డ్రైవ్ ను మెరకముడిదాం మండలం సోమలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం పెద్ద ఎత్తున నిర్వహించింది. మెరకముడిదాం మండలం సోమలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 21- 5- 2025 బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి 70 మంది నిరుద్యోగ యువత హాజరైంది. డాక్టర్ రెడ్డీస్ కంపెనీ సూచించిన గైడ్లైన్స్ కు లోబడి 18- 20 సంవత్సరములు మధ్య వయస్సు గల నిరుద్యోగులు మాత్రమే ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూలలో 2024 -25 ఈ మధ్యలో ఉత్తీర్ణులై 69% శాతం ఉత్తీర్ణత సాధించిన వారినే ఇంటర్వ్యూలకు రెడ్డీస్ కంపెనీ ఆహ్వానించిన కారణంగా మరియు కంపార్ట్మెంట్ లో పాస్ అయిన వారికి, విద్యా సంవత్సరం గ్యాప్ వచ్చిన వారికి ఈ ఇంటర్వ్యూలో అవకాశం లేకపోవడం వంటి కారణాలతో ఎక్కువమంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరు కాలేకపోయారు. మొత్తం మీద సోమవారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమైన డాక్టర్. రెడ్డీస్ నిరుద్యోగ మేళాలో 70 మంది హాజరు కాగా 20 మందిని ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇది ఇలా ఉండగా ఈ కార్యక్రమంనకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు వసతి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సిరివూరు.వెంకటపతి రాజు, మండపాటి. బంగార్రాజు, ముదునూరు.రామ్మూర్తి రాజు, ముదునూరు. వర్మ రాజు, సిరువూరి. రామ రాజు దగ్గరుండి పర్యవేక్షణ చేసి సహాయ సహకారాలు అందజేసారు.

## నేడు ఈ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత




**నెల్లిమర్ల, మే 21, మేజర్ న్యూస్:** మండలంలోని సతివాడ, కొండవెలగాడ సబ్ స్టేషన్ల పరిధి లోని రామతీర్థం, ఒమ్మి, పారసాం ఫీడర్ల పరిధిలోని పలు గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ విభాగం విజయనగరం టౌన్ డివిజన్ ఈఈ పి త్రినాథరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా లైన్లలో నిర్వహణ పనులు చేపడు తున్న కారణంగా మధుపాడ, పినతరిమి, పెదతరిమి, బొప్పడాం, బుచ్చన్నపేట, వల్లూరు, బొడ్డపేట, ఒమ్మి, మల్యాడ, వెంకన్నపాలెం, తంగుడుబిల్లి, బురాడపేట, పారసాం, గెద్దపేట గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. అలాగే గుర్ల మండలంలోని భూపాలపురం, నడుపూరు ఆనందపురం గ్రామా లకు కూడా సరఫరా నిలిపివేస్తా మని చెప్పారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిచిపోతుందని, ఆయాగ్రామాల ప్రజలు గమనించా లని ఈఈ సూచించారు.

## ప్రత్యేక అవసరాల పిల్లల గుర్తింపు ఇంటింటి సర్వే



**పూసపాటిరేగ, మే 21, మేజర్ న్యూస్:** భవిత కేంద్రాల్లో ప్రత్యేక పిల్లలను చేర్చడం ద్వారా ప్రభుత్వం అనేక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని మండల విద్యాధికారి పాపి నాయుడు అన్నారు. మండల కేంద్రమైన పూసపాటిరేగలో బడి ఈడు ప్రత్యేక పిల్లల ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పాపునాయుడు పాల్గొని ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వివరించారు. పిల్లలకు అవసరమైన ఉపకరణాలతో పాటు ఉపకార వేతనాలు అందించడం జరుగుతుందన్నారు. భవిత కేంద్రం ద్వారా పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు కంప్యూటర్ల ద్వారా సాంకేతిక విద్యను కూడా అందిస్తున్న విషయాన్ని మండల విద్యాధికారి పాపనాయుడు వివరించారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం నిర్వాహకులు బంగారు నాయుడు, వెంకటేష్ కూడా పాల్గొన్నారు.




# యోగా జీవితంలో భాగం కావాలి

### బిఆర్ అంబేద్కర్ పిలుపు





**విజయనగరం బ్యూరో, మే 21, మేజర్ న్యూస్ :** యోగాంధ్ర సాధన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన యోగాభ్యాస కార్యక్రమానికి జిల్లాలో శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా నెల రోజులపాటు నిర్వహించనున్న యోగా మంత్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రారంభించారు. యోగా ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక రాజీవ్ క్రీడా మైదానంలో యోగా భ్యాస కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అంబేద్కర్, ఎంఎల్సి గాదె శ్రీనివాసులనాయుడు, జెసి ఎస్.సేతు మాధవన్ బుధవారం ప్రారంభించారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం దేశవ్యాప్తంగా భారీ ఎత్తున జరగనుంది. రాష్ట్రంలో ఆరోజు విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ వేడుకకు గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో నెల రోజుల ముందునుంచే యోగా అభ్యాసన, విస్తృత అవగాహనా కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించారు. వందలాదిమంది వివిధ వర్గాలకు చెందిన ప్రజలు యోగాసనాలు వేశారు. జిల్లా కలెక్టర్, జెసి, ఇతర ఉన్నతాధికారులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని యోగాభ్యాసన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ప్రతీఒక్కరి జీవితంలో యోగా ఒక భాగం కావాలని కోరారు. మన ప్రాచీన సంస్కృతిలో యోగా ఒక భాగమని, దీనిని అందరూ అభ్యసించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిని ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం కల్పించాలన్న ఉద్దేశ్యంతో పదేళ్ల క్రితం గౌరవ ప్రధాని నరేంద్ర మోది యోగా దినోత్సవానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. జూన్ 21న జరిగే ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి మన రాష్ట్రానికి రావడం ఎంతో గౌరవదాయకమని పేర్కొన్నారు. యోగాకు జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు విస్తృత ప్రాచుర్యాన్ని కల్పించి, ప్రతీఒక్కరిచేతా యోగాసనాలను అభ్యసన చేయించే ఉద్దేశ్యంతో ఈ రోజునుంచి నెల రోజులపాటు భారీ ఎత్తున కార్యక్రమాలను నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు. ఉపాధ్యాయ ఎంఎల్సి గాదె శ్రీనివాసులనాయుడు మాట్లాడుతూ, ఆరోగ్యమే మహా భాగ్యమని, ఆరోగ్య సాధనకు యోగా ఒక చక్కని మార్గమని అన్నారు. రక్తపోటు, మధుమేహం లాంటి జీవనశైలి వ్యాధులను నియంత్రించేందుకు యోగా దోహదపడుతుందని చెప్పారు. పిల్లలనుంచి పెద్దలు వరకు, స్త్రీపురుష బేధం లేకుండా ప్రతీఒక్కరూ యోగాను అభ్యసించవచ్చునని సూచించారు. చిన్ననాటి నుంచే యోగా అభ్యసించుకోవాలని విద్యార్థులను కోరారు. జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ మాట్లాడుతూ, యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వారానికో ప్రచార కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. మొదటి వారం జిల్లా స్థాయిలో, రెండో వారం మండల స్థాయిలో అధికారులకు శిక్షణ ఇస్తామన్నారు. వారి ద్వారా మూడో వారం జిల్లా స్థాయిలో శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. ఐదు లేదా మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. యోగా ప్రాశస్త్యాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లే ఉద్దేశంతో వ్యాసరచన, పాటల పోటీలను కూడా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, డిఎస్డిఓ ఎస్.వెంకటేశ్వర్రావు, ఆయుష్ వైద్యాధికారులు డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ ఆనందరావు, డాక్టర్ స్వప్న చైతన్య, పలువురు జిల్లా అధికారులు, యోగా శిక్షకులు, విద్యార్థులు, వివిధ సంస్థలు,అసోసియేషన్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఇటీవల అరకులో నిర్వహించి, ప్రపంచ రికార్డు సాధించిన మెగా యోగా కార్యక్రమం మహా సూర్యవందనంలో జిల్లా నుంచి పాల్గొన్నవారికి ఈ సందర్భంగా కలెక్టర్ చేతులమీదుగా సర్టిఫికేట్లను అందజేశారు.




## రహదారిపై ప్రమాదాలు, నేరాలను నివారించడం హైవే పెట్రోలింగ్ సిబ్బంది ముఖ్యమైన విధి

- జాతీయ రహదారి మార్గంలో పకడ్బందీగా పెట్రోలింగ్ గస్తీ
- హైవే పెట్రోలింగ్ సిబ్బందికి జిల్లా ఎస్పి దిశ నిర్దేశాలు.



**శ్రీకాకుళం, మే 21, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారి మార్గంలో ప్రత్యేక కార్యాచరణతో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి అని జిల్లా ఎస్పి కెవి మహేశ్వర రెడ్డి, సూచించారు.హైవే రోడ్డు మార్గంలో ట్రాఫిక్ నియంత్రణ,ప్రమాదాలు, నేరాలు నివారణ,సహాయక చర్యలు,రహదారి భద్రత, అత్యవసర సమయంలో స్పందించడం,హైవే పెట్రోలింగ్ సిబ్బంది నిర్వర్తించవలసిన విధులు తదితర అంశాలపై జిల్లా పోలీసు కార్యాలయంలో హైవే పెట్రోలింగ్ సిబ్బంది,హైవే పోలీసు స్టేషన్ సంబంధిత పోలీసు అధికారులతో జిల్లా ఎస్పి కెవి మహేశ్వర రెడ్డి, సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ హైవే పెట్రోలింగ్ వాహనాలు తిరిగే ప్రదేశాలు, సిబ్బంది,వారి విధి విధానాలు తదితర అంశాలపై జిల్లా ఎస్పి ఆరా తీశారు.రహదారిపై నేరాలు ప్రమాదాలను నివారించడం, మరియు ప్రయాణికులకు సహాయం అందించడం హైవే పెట్రోలింగ్ సిబ్బంది యొక్క ముఖ్యమైన విధి అని ఆ దిశగా అప్రమత్తంగా ప్రతి ఒక్కరు విధులు నిర్వర్తించాలన్నారు. వాహనాల నిర్వహణ (మెంటెన్షన్) సక్రమంగా ఉండాలన్నారు.రోడ్డుకు ఇరువైపలా లారీలు,ఇతర భారీ వాహనాలు పార్కింగ్ లేకుండా చూడాలని, కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు పార్కింగ్ చేసేలా చూడాలన్నారు.సర్వీస్ రోడ్డు మార్గంలో వాహనాలు వ్యతిరేక దిశలో (రాంగ్ రూట్ ) వచ్చే వాహనాలు నియంత్రించాలని తెలిపారు. హైవే మార్గంలో ధాభ,హొటల్ నిర్ణీత సమయానికి క్లోజ్ చేయించాలన్నారు.వేకువజామున సమయంలో టోల్ ప్లాజ్,చెక్ పోస్టులు వద్ద వాహన చోదకులకు నిరంతరం ఫేష్ వాష్ కార్యక్రమం జరిపించాలని పేర్కొన్నారు.ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా ప్రమాద హెచ్చరిక,మలుపు,అతి వేగాం నియంత్రణ సూచిక బోర్డులు,స్టాపర్స్ సోలార్ బ్లింకర్స్ నిర్వహణ సక్రమంగా ఉండేలా హైవే అథారిటీ వారి సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు.విధుల్లో ఉన్న సిబ్బంది రేడియం జాకెట్లు తప్పక దరించాలని ఆదేశించారు.రోడ్లల పై ట్రాఫిక్ క్రమబద్ధంగా నిర్వహించడం, ట్రాఫిక్ జామ్లను నివారించడం వంటివి హైవే పెట్రోలింగ్ సిబ్బంది బాధ్యతగా నిర్వర్తించాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలను జరిగే సమయంలో వెంటనే ప్రమాద ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు, క్షతగాత్రులను దగ్గరలో హాస్పిటల్ కు 108 అంబులెన్స్ సహకారంతో తీసుకువెళ్లాలని తెలిపారు. రోడ్డుపై ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే,హైవే పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే స్పందించి సహాయం అందించాలన్నారు.హైవే పెట్రోలింగ్ సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిని గుర్తించి రహదారి భద్రత నియమాలు పై అవగాహన కల్పించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పి కెవి రమణ,డిఎస్పీలు సిహెచ్ వివేకానంద్,ఎం.వి.అప్పారావు, సీఐలు పైడిపు నాయుడు, అవతారం,శ్రీనివాస్,విజయ కుమార్, తిరుపతి రావు,శ్రీనివాస రావు, జె . శ్రీనివాస్,ఆర్ఐ కె.నర్సింగ రావు,ఎస్సైలు,హైవే పెట్రోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, మే 21, మేజర్‌న్యూస్:** ప్రతి మనిషి జీవితంలో మంచి ఆరోగ్యపు అలవాట్లు నడవడిక సంపూర్ణ ఆరోగ్యం, యోగ ద్వారా సాధ్యమవుతుందని దీన్నీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర పేరుతో నెలరోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరుగు తుందని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామివారి దేవాలయం అని వెట్ట మండపంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొనీ, యోగేంద్ర పేరుతో నెలరోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యోగ ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం జరుగుతుందని మానసిక ఒత్తిడి తగ్గి మానసిక ఉల్లాసం కలుగుతాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొవాలని తెలిపారు. నెల రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమానికి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇటువంటి కార్యక్రమాలు చేయడం గొప్ప విషయం అని ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి సాధ్యమని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్డీవో ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిరిపురం దృష్టికి నివగాం రోడ్డు దుస్థితి



**కొత్తూరు, మే 21, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం పాలకొండ హద్దు బంగి ఆర్ అండ్ బి రహదారికి నివగాం వద్ద గత నాలుగైదేళ్ల నుండి ఏర్పడ్డ భారీ గుంతలను భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు తన అనుచరులతో పరిశీలించారు. నాలుగైదేళ్ల నుండి రోడ్డు కు ఏర్పడిన గుంతలు వలన అనేక ఇబ్బందులు పడుతున్న సంబంధిత అధికారులు పట్టించు కోవడం లేదని స్థానికులు సిరిపురం తో అన్నారు.భారీ గుంతలు పూడ్చి రోడ్డు నిర్మాణం, కాలువలు కోసం యన్ ఆర్ జి ఇ యస్ నిధులు నుండి 35 లక్షలు రూపాయలు మంజూరు చేసినట్లు ఇటీవల మండల తెలుగుదేశం నాయకులు మీడియా సమావేశం పెట్టి ప్రకటించిన విషయం విధితమే. ఐతే పనులు చేపట్టడానికి ఎవరు ముందుకు రావడం లేదని సమాచారం. సమస్యను పరిష్కరించేలా చూడాలని జిల్లా అధ్యక్షులు సిరిపురం గ్రామస్తులు కోరారు. గ్రామస్తులు విజ్ఞప్తి మేరకు ఆర్ అండ్ బి, జె ఇ తో ఫోన్ లో మాట్లాడారు. గ్రామస్తులు విజ్ఞప్తి జెఇ దృష్టికి తీసుకొనివెల్లి పరిష్కరించాలని అన్నారు. త్వరలో చర్యలు తీసుకొంటామని ఆర్ అండ్ బి, జె ఇ సమాధాన మిచ్చారు. ప్రజలకు ఇబ్బందులకు కలుగ కుండా తక్షణమే పూర్తి చేయాలని సిరిపురం అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, బీజేపీ నాయకులు మండా రామ్మూర్తి , టంకాల రమణా రావు, రాడ బోడెమ్మ ,అప్పలరాజు , గ్రాసమస్తులు పాల్గొన్నారు.

# మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్రా

- గ్రామస్థాయి నుండి పెద్ద ఎత్తున యోగ లో పాల్గొనాలి
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపు

**శ్రీకాకుళం, మే 21, మేజర్‌న్యూస్:** గ్రామ స్థాయి నుండి పెద్ద ఎత్తున యోగాలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. జూన్ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడి విశాఖపట్నం రానున్నారు. బుధవారం అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవాలయంలో కర్టనరైజర్ యోగా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టిన యోగా కార్యక్రమం విజయవంతం అయ్యేదిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్రా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. యోగాంధ్రా కార్యక్రమాలు గ్రామ స్థాయి నుండి జరుగుతాయని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం వద్ద యోగాంధ్రా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, రథసప్తమి వేడుకలను కర్టనరైజర్ గా దేవస్థానం నుండి ప్రారంభించిన వేడుకలు విజయవంతం అయినట్లు వివరించారు. యోగాంధ్రా కార్యక్రమం కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నేటి నుండి 21 జూన్ వరకు గ్రామ, మండలం, మున్సిపాలిటీలలో జరుతుంటాయని, వీరికి ఒక యోగా టీచర్ శిక్షణ ఇస్తారన్నారు. ప్రతీ ఒక్కరూ యోగా పై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా, క్విట్ ఆంధ్ర ఉద్యమంలా యోగాను తీసుకువెళ్లాలన్నారు. ప్రతీ ఒక్కరూ యోగాంధ్రా వెబ్ సైట్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ట్రేలర్ ఈ వారం రోజులు జిల్లా స్థాయిలో, వచ్చే వారం రోజులుగా మండల స్థాయిలో, మూడవ వారం గ్రామ స్థాయిలో ఉంటుందన్నారు. యోగా పై డిబేట్, వ్యాసరచన, తదితర పోటీలు ఉంటాయన్నారు. పర్యాటక ప్రాంతాలు, బీచ్ లో యోగా కార్యక్రమం ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. అందరూ కుటుంబాలతో యోగాలో పాల్గొనాలన్నారు. నేటి నుండి నెల రోజులు పాటు యోగా కార్యక్రమాలు ఉంటాయన్నారు. యోగా పై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎపిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని శ్రీకాకుళం



శాసన సభ్యులు గొండు శంకర్ పిలుపునిచ్చారు. యోగాంధ్ర కార్యక్రమాలు గ్రామ స్థాయి నుండి నిర్వహించడం జరుతుందన్నారు.

అరసవల్లి ఉత్సవాలు కర్టనరైజర్ అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం నుండి ప్రారంభించి విజయవంతం చేసినట్లు చెప్పారు. యోగాంధ్ర ను ఇక్కడ నుండే ప్రారంభిస్తున్నామన్నారు. ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యోగా కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు ఆన్ లైన్ లో తమ పేరు నమోదు చేసుకోవాలని చూస్తున్నారు. ఈ యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, మున్సిపల్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అనిత, యోగా టీచర్లు పాండ్రంకి మురళి కృష్ణ, తంగి స్వాతి, ఎ. గాయత్రి, రామారావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు నగదు పురస్కారం అందజేసిన శంబంగి



**బొబ్బిలి,మే 21: మేజర్ న్యూస్:** కొప్పల వెలమ సామాజిక వర్గం లో పదవ తరగతి లో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన విద్యార్థులు కు నగదు ను మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు అందజేశారు. ఈ మేరకు బొబ్బిలి పట్టణంలో గల కొప్పుల వెలమ సామాజిక భవనంలో కొప్పుల వెలమ సేవా సంఘం ఆధ్వర్యంలో బొబ్బిలి నియోజకవర్గంలో 10వ తరగతి ఫలితాల్లో ప్రధమ,ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హాజరయ్యారు. సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాల్లో ప్రధమ,ద్వితీయ,తృతీయ శ్రేణుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులును కొప్పుల వెలమ సేవా సంఘం ఆధ్వర్యంలో అభినందిచడం చాలా గొప్ప విషయమని, ఈవిధంగా చేయడం వల్ల విద్యార్థులకు చదువుపై మరింత ఆశక్తి పెరుగుతుంది అన్నారు. చదువులో విద్యార్థులను పోత్సహించడం ద్వారా ఉన్నత చదువులు చదివి జీవితంలో అభివృద్ధి చెందుతారని ప్రతి ఒక్కరి తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. అనంతరం ఇటీవల పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రశంసా శాఖ పత్రాలు,జ్ఞాపికలు,నగదు పురస్కారాన్ని కొప్పల వెలమ సేవా సంఘం సభ్యులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక సంక్షేమ సంఘం నాయకులు మరడ అప్పారావు పాల్గొన్నారు.

## ఎండియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రసమైక్య రేషన్ వాహన ఆపరేటర్లు తహసీల్దార్‌కు వినతి



**బొబ్బిలి, మే 21, మేజర్ న్యూస్:** గత 4 సంవత్సరాలుగా బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న తమను విధుల నుంచి తప్పించడం అన్యాయమని ఎండి యు వాహన యజ మానులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మమ్మల్ని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జూన్ 1.వ,తారీకు నుండి మమ్మల్ని ఆపరేటర్స్ లకు, విదుల నుండి తప్పుకోండి అని అంటున్నారు. మన రాష్ట్రం మొత్తం మీద 9,260 ఎండియు వాహనాలు ఉన్నాయి. మాకు 2027 జనవరి వరకు ఒప్పందం ఉన్నప్పటికీ మమ్మల్ని విదుల నుండి తొలగించారు. కావున మాపై దయుంచి విదుల లోనికి తీసుకోవాల్సిందిగా తహసీల్దార్ శ్రీను కు వినతి పత్రం బుధవారం అందజేశారు. మాకు ప్రభుత్వం ఏదైనా ఉపాధి అవకాశాలు కల్పించవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ కూటమి ప్రభుత్వం వారిని కోరుతున్నామని చెప్పారు.

# ప్రశాంతంగా ముగిసిన శ్రీ శ్యామలాంబ అమ్మవారి సిరిమానోత్సవం







**పార్వతీపురం, సాలూరు, మే 21, మేజర్ న్యూస్ :** సుమారు 50సంవత్సరాల తరువాత శ్యామలాంబ అమ్మవారి సిరిమానోత్సవం ఎటు వంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రధాన ఆలయాన్ని చేరుకోవడంలో ప్రత్యేక కృషి చేసి ప్రజల యావన్మందితో ప్రశంసలు జిల్లా పోలీస్ శాఖ వారు అందుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పోలీసుశాఖకు సహకరించిన యావన్మంది ప్రజానీకానికి, ఇతర జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించడానికి జిల్లాకివిచ్చేసినపోలీస్అధికారులకు,సిబ్బందికి, ఇతర శాఖల వారికీ, పాత్రికేయులకి అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు పట్టణం లో మే 20న శ్రీ శ్యామలాంబ అమ్మవారి సిరిమానోత్సవం ప్రారంభమయ్యి, మే 21 తెల్లవారు జామున కన్నుల పండుగగా ముగిసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 900 మంది పోలీసులతో, జిల్లా పోలీసుశాఖ ప్రణాళికతో చేపట్టిన పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు, ముందస్తు భద్రత, జాగ్రత్త చర్యలు సత్ఫలితాలిచ్చాయి. సిరిమాను వెంబడి జిల్లా ఎస్.వి.మాధవ్ రెడ్డి, తిరిగి, ముగింపు వరకు బందోబస్తు ఏర్పాట్లును స్వయంగా పర్యవేక్షించారు. సిరిమానోత్సవం ముగిసిన తరువాత భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రధాన కూడళ్ళలో బ్యారికేడ్లును ఒక క్రమ పద్ధతిలో తొలగించి, వారు అన్ని మార్గాలలో వెళ్ళేందుకు అనుమతించారు. పోలీసుశాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీసు సేవాదళ్ దివ్యాంగులు, వృద్ధులు, గర్భిణిలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండాకు విశేషమైన సేవలందించి, ప్రజల మన్ననలు పొందింది. సిరిమానోత్సవం అనంతరం సిబ్బంది విధుల నుండి వెళ్ళిపోకుండా పోలీసు అధికారులు చర్యలు చేపట్టి, తమకు కేటాయించిన స్థానం వద్దనేవుండి ట్రాఫిక్ రెగ్యులేషన్కు ప్రత్యేక చర్యలను పోలీసుశాఖ చేపట్టడం కూడా సత్ఫలితాలిచ్చింది. సిరిమానోత్సవం సజావుగా, ప్రశాంత వాతావరణంలో ముగియుటకు అన్ని వర్గాల ప్రజల తమ వంతు సహకారాన్ని పోలీసుశాఖకు అందించారని జిల్లా ఎస్పీ అన్నారు. విద్యుత్, అటవీ, ఆరోగ్య, పారిశుద్యం, పంచాయతి, ఫైర్, రెవెన్యూ, దేవాదాయ మరియు ఇతర శాఖలు సమన్వయంతో పని చేసాయన్నారు. అదే విధంగా ప్రజలు, పాత్రికేయులు, ఇతర జిల్లాల నుండి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బంది తమ వంతు సహకారాన్ని జిల్లా పోలీసుశాఖకు అందించారని, వారందరికి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ధన్యవాదాలు తెలిపారు. దొంగతనాలుకు ఆస్కారం లేకుండా జరగకుండా భక్తులను పోలీసుకంట్రోల్ రూం నుండి సిసి కెమెరాలను పరిశీలిస్తూ, ఎప్పటికప్పుడు సంబంధిత పోలీసు అధికారులను అప్రమత్తం చేయడం, మఫ్టీలో పోలీసులు(క్రైమ్ పార్టీ) పహారా కాయడం, అనుమానితుల వ్రేలి ముద్రలను ఎం.ఎస్.సి.డి., పరికరాలతో చెక్ చేసి, వారు పాత నేరస్థులా? కాదా? అన్న విషయం నిర్ధారణ కావడంతో దొంగతనాలు నిలవరించడం జరిగింది అన్నారు. అన్ని ముఖ్య కూడళ్ళలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను తాత్కాలిక ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేయడంతో సిసి ఫుటేజులను కమాండ్ కంట్రోల్ నుండే జిల్లా ఎస్పీ పర్యవేక్షించారు. సిసి కెమెరాల ఫుటేజులు పరిశీలించి, రద్దీని బట్టి, మార్గాలను మళ్ళించడం జరిగింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తోపులాటలకు ఆస్కారం లేకుండా భక్తులు అమ్మవారిని సురక్షితమైన, సులభమైన దర్శనం చేసుకొనే విధంగా చేపట్టిన బందోబస్తు చర్యలు సఫలీకృతం అయ్యాయని, గుడి లోపల, క్యులైన్ల వద్ద, ప్రసాదం కౌంటర్ల వద్ద ,ముఖ్యకూడల్లవద్ద ఏర్పాటు చేసి సిసి కెమరాలును పరిశీలిస్తూ ఆయా ప్రాంతాలలో విధులు నిర్వహించే పోలీసు అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడగలిగామని, పోలీసుశాఖకు సహకరించిన యావన్మంది ప్రజానీకానికి, ఇతర జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించడానికి జిల్లాకి విచ్చేసిన పోలీస్ అధికారులకు,సిబ్బందికి, ఇతర శాఖల వారికీ, పాత్రికేయులకి అందరికి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా శ్యామలాంబ అమ్మవారి సిరిమానోత్సవం సజావుగా 1974 సంవత్సరం తరువాత ఈ సంవత్సరమే ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జారకుండా ప్రధాన ఆలయాన్ని చేరుకోవడంతో యావన్మంది ప్రజానీకం హర్షాన్ని వ్యక్తం చేస్తూ, ఈ ఘనతకు కారకులైన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ప్రశంసించారు. ప్రణాళికతో పటిష్ట బందోబస్త్ నడుమ ఈ కీర్తి సాధించినందుకు జిల్లా పోలీస్ యంత్రాంగానికి, ఇతర జిల్లాల పోలీస్ అధికారులకు,సిబ్బందికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉత్తరాంధ్రను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం: మంత్రి నారాయణ



**(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)**

భోగాపురం ఎయిర్ పోర్ట్ వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి అయ్యేలా పూర్తిస్థాయి చర్యలు చేపట్టాలని అధికారులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి .నారాయణ ఆదేశించారు. బుధవారం ఉదయం విఎంఆర్డీఏ కార్యాలయంలో మంత్రి పి .నారాయణ, రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, నగర మేయర్ పీలా శ్రీనివాస్, విఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్‌లతో కలసి నగర అభివృద్ధి, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశ అనంతరం నగర అభివృద్ధి, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్షా సమావేశంలో చర్చించిన పలు అంశాలకు సంబంధించిన వివరాలను పత్రికా ప్రతినిధుల సమావేశంలో మంత్రి నారాయణ వెల్లడించారు. విశాఖ మెట్రో కు సంబంధించి అక్టోబర్ నెలలో పనులు మొదలుపెడతామని స్పష్టం చేశారు. డబుల్ డెక్కర్ మెట్రో కింద డిపిఅర్ ఇచ్చామని తెలిపారు. కోటి మంది ప్రజానీకం ఉన్న హైదరాబాద్ కు రింగ్ రోడ్డు ఉంది. అదే తరహాలో విశాఖలో సెమీ రింగ్ రోడ్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. పలువురు శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజలు తాగునీటికి ఇబ్బంది లేకుండా జీవీఎంసీ వాటర్ పైప్లైన్లు పనులు పూర్తి చేయాలని, నీటి ట్యాంకులను ఏర్పాటు చేయాలని, కొండవాలు ప్రాంతాల్లో వ్యర్థాలు తరలించే వాహనాలు, పుష్ కార్ట్ లు సరిపడనంతగా లేనందున పారిశుద్ధ్య పనులకు ఇబ్బంది కలుగుతున్నందున వాటి సంఖ్యను పెంచాలని, 2014 లో పేదల ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం పేదల నుండి డీడీలు కట్టించుకున్నదని వారికి ఇళ్ల స్థలాలను మంజూరు చేసి వారికి అందించాలని , ఉత్తరాంధ్ర ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని మున్సిపల్ మంత్రిని శాసనసభ్యులు కోరారు. ఇది ప్రజా ప్రభుత్వమని... ప్రజా ప్రతినిధులను, అధికారులను సమావేశపరచి ఉత్తరాంధ్ర అభివృద్ధి, పలు ప్రాజెక్ట్ పై మాట్లాడడం జరిగిందని, ముఖ్యంగా సింహాచలం స్థలాలకు సంబంధించిన సమస్యలను, అనకాపల్లి ల్యాండ్ పూలింగ్, బీచ్ కారిడార్, స్టీల్ ప్లాంట్ 6 లైన్స్, విఎంఆర్డిఏ ద్వారా చేపడుతున్న పలు ప్రాజెక్టులకు సంబంధించి చర్చించినట్లు మంత్రి తెలిపారు. ఇక నుండి నెలకోసారి అయిన రివ్యూ మీటింగ్ నిర్వహించి ఉత్తరాంధ్ర అభివృద్ధి పనులపై సమీక్షించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో విశాఖ జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్, విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, వీఎమ్ఆర్డిఏ కమిషనర్ కె. ఎస్ విశ్వనాథన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ సంపత్ కుమార్, ఈపీడీసీఎల్ ఎండి పృథ్వీ తేజ్, , విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ప్రభుత్వ విప్ గణబాబు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, విష్ణుకుమార్ రాజు, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, కొణతాల రామకృష్ణ, వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, అతిథి గజపతిరావు, లోకం మాధవి, కె లలిత కుమారి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డిప్యూటీ మేయర్ గోవిందరాజు, జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# నవ ధ్యానాలతో అధిక దిగుబడులు: ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, మే 21 మేజర్ న్యూస్:** నవధాన్యాలతో రైతులు ఆధిక దిగుబడిన సాధించవచ్చని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. బుధవారం కురుపాం మండలం రైతు సేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు నవధాన్యాల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే వారు పండించే భూములు పూర్తిస్థాయిలో సారవంతంగా ఉండడం వలన అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. అందుకు 20 నుంచి 30 రకాల విత్తనాల మిశ్రమం నవధాన్యాలను ఒక ఎకరానికి 15 నుంచి 25 కేజీలను వేసుకోవడంతో అధిక దిగుబడి సాధించడం సాధ్యపడుతుందని, ఏ విధమైన రసాయనక ఎరువులు పురుగు మందులు వాడకుండా ప్రధాన పంటలకు అవసరమయ్యే అన్ని రకాల సూక్ష్మ స్థూల పోషకాలు సమృద్ధిగా లభిస్తాయని అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించే ఆహార ఉత్పత్తులు వినియోగించడం వలన బిపి, షుగరు, క్యాన్సరు, రక్తహీనత, మొదలగు వ్యాధులను రాకుండా కాపాడుకోగలుగుతారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సంబంధిత ప్రజాప్రతినిధులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందనన్నారు. కురుపాం నియోజకవర్గంలోని మొత్తం రైతులు వర్షాలు అనుకూలంగా పడుతున్నందున సకాలంలో నవధాన్యాలు వేసుకొని అధిక దిగుబడులు సాధించే దిశగా అడుగులు ముందుకు వేయాలని అన్నారు. వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయ విభాగం మరియు అనుబంధ శాఖల సమన్వయంతో కలిసి పని చేయడం వలన ఉత్తమ ఫలితాలు రైతులు సాధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రీజనల్ తిమోటిక్ లీడ్ కే.ప్రకాష్ మాట్లాడుతూ, రైతులు విత్తనాల కోసం ప్రైవేటు వర్తకులు, దళారులను నమ్మి మోసపోవద్దని, పండించిన పంటలలో కొంత భాగం విత్తనాలుగా ఉంచుకొని, ఇంటికి సరిపడిన ఆహార ఉత్పత్తులు వినియోగించుకోవడం, మిగిలిన పరిమాణం మార్కెట్ చేసుకోవడం అలవర్చుకోవాలని తెలిపారు. ఏ విధమైన కల్తీ లేని మరియు దిగుబడులు రాని విత్తనాల నుంచి మనం కాపాడుకోవాలంటే మన విత్తనమే మంచి విత్తనముగా ఇంటి వద్ద నిల్వ చేసుకోవాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరు కూడా కిచెన్ గార్డెన్ వేసుకోవడం కుటుంబ ఆహార భద్రత సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండయ్య, ఎం పి డి ఓ జే. ఉమామహేశ్వరి, తెదేపా నాయకులు వెంపటాపు భారతి, రస్తా కుంటుబాయ్ తెలుగుదేశం అధ్యక్షులు పత్తికి మాసయ్య, ఈఓపిఆర్డి వెంకట్ నాయుడు, ఏపిఎం బి.వెంకట్, యన్.ఎఫ్.ఎ జి. అన్నపూర్ణ, దేవి ప్రసాద్, మాస్టర్ ట్రైనర్ బి.శ్రీరామ్, సీసీ శ్రీనివాసరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తారు రోడ్డు నిర్మాణానికి
# మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, మే 21, మేజర్ న్యూస్ :** నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పనకు కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన 4 వ జోన్ 30 వ వార్డు పరిధిలోని రెల్లి వీధిలో సుమారు 71 లక్షల రూపాయలతో కలెక్టర్ ఆఫీస్ జంక్షన నుండి అంబేద్కర్ కళ్యాణమండపం వరకు జీవీఎంసీ నిధులతో చేపట్టనున్న తారు రోడ్డు పునరుద్ధరించి నిర్మాణానికి దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ , వార్డు కార్పొరేటర్ కోడూరు అప్పల రత్నం తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని, ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా 30వ వార్డులో రూ .71 లక్షలు జీవీఎంసీ నిధులు వెచ్చించి తారు రోడ్డు పునరుద్ధరించి నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అంచెలంచెలుగా చేపడతామని మేయర్ తెలిపారు. అనంతరం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు, వార్డు సచివాలయం కార్యదర్శులు, పలువురు నాయకులు , నివాసితులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణను కలిసిన
# మేయర్ పీలా



**విశాఖపట్నం, మే 21, మేజర్ న్యూస్ :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ పీలా శ్రీనివాసరావు బుధవారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పి. నారాయణ ను వి ఎం ఆర్ డి ఏ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బుధవారం వి ఎమ్ ఆర్ డి ఏ కార్యాలయంలో విశాఖ నగర అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షకు విచ్చేసిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించామని, అలాగే విశాఖ నగర అభివృద్ధికి అధిక శాతం నిధులు కేటాయించి నగర అభివృద్ధికి సహకరించాలని మేయర్ మంత్రివర్యులకు విజ్ఞప్తి చేసామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు విశాఖ నగర అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని మేయర్ కు హామీ ఇచ్చారు.

## ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించాలి




**రామభద్రపురం, మే 21, మేజర్ న్యూస్:** మండలంలో ఉపాధి పథకం కింద వేతనదారులకు 6 వారాల నుంచి బిల్లులు అందకపోవడం దారుణమని సీఐటీయు జిల్లా నాయకుడు బలసా శ్రీను తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఉపాధిహామి కూలీల సమస్యలపై మాట్లాడారు. ఇప్పటికే తక్కువ వేతనం ఇస్తున్న కేంద్రప్రభుత్వం బిల్లుల చెల్లింపులో కూడా ఆలస్యం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అలాగే ప్రస్తుతం ఎండలు మెండుగా ఉండడంతో 2 పూటలా పనులు చేయడం వేతనదారులు ఇబ్బందులు పడుతున్నారని దీనిపై ప్రభుత్వం స్పందించి ఒక్కపూటే పనులు చేయించాలని కోరారు. అలాగే గత కొంతకాలంగా ఉపాధిహామీ పనులు చేస్తున్నవారికి ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదని ఎండలో పనులు చేయడం వల్ల చాలా మంది అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా పని ప్రదేశంలో టెంట్లు, తాగునీరు, మజ్జిగ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రతీ ఉపాధిహామీ కూలీకి రూ.307ల కనీస వేతనం ఇవ్వాలని, అలాగే కుటుంబ సభ్యులకు జాబ్కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కార్యకర్తలకే ప్రాధాన్యత: మంత్రి కొండపల్లి





**విజయనగరం బ్యూరో, మే21, మేజర్ న్యూస్:** టీడీపీ లో కార్య కర్తలకే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. స్థానిక మెసానిక్ టెంపుల్ లో నిర్వహించిన జిల్లా మహానాడులో ఆయన మాట్లాడుతూ పార్టీలో కార్య కర్తల తో పాటు యువతకు పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. గత ఎన్నికల్లో మాలాంటి యువతకు పెద్ద అవకాశం కల్పించారని అన్నారు. అంతా కలిసి కట్టుగా బాధ్యతగా పార్టీ కోసం పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో అభివృధి సంక్షేమం టిడిపి తోనే సాధ్యమని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని తిరిగి అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో పయనించేలా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా 37 తీర్మానాలు ప్రవేశ పెట్టారు. ఈ సమావేశంలో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, ఎంపీ , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీ , పలు కార్పొరేషన్లు చైర్మన్ లు , మాజీ ఎమ్మెల్యేలు ప్రసంగించారు. ఈ కార్య క్రమంలో పలువురు నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.




## అగ్నిమాపక అవగాహన సదస్సు



**సీతంపేట మే 21 మేజర్ న్యూస్:** ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ, సీతంపేట నందు అగ్నిమాపక అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాతావరణము గమనిస్తూ పిడుగులు పడే అవకాశము అంచనా ఉన్న సురక్షిత ప్రదేశములో వేచి ఉండాలని, ప్రయాణాలు చేయరాదని అలానే పిడుగులు పడే సమయములో నెల పైన చెవులు మూసుకుని పడుకునుట లేదా కూర్చోవడము చేయాలని ఆరుబయట, చెట్లు క్రింద ఉండరాదని సూచనలు ఇవ్వడమైనది. వివిధ రకముల అగ్ని ప్రమాదాలను నిర్మూలించే పద్ధతులను తెలిపారు. విషవాయువులు పీల్చి స్పృహ కోల్పోయిన వ్యక్తులకు అందించే కృత్రిమ శ్వాస పద్ధతులను మరియు ప్రమాదము లలో గాయపడిన వారిని సురక్షిత ప్రదేశానికి తరలించే పద్ధతులను తర్ఫీదు ఇచ్చారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ యమ్ గోపాలకృష్ణ, ట్రైనింగ్ ఆఫీసర్ వి రఘురాం, డిప్యూటీ ట్రైనింగ్ ఆఫీసర్ ఆర్ ప్రేమ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాపారమ్మ తల్లి గ్రామదేవత పండగల్లో జన సందోహం



**గుమ్మలక్ష్మీపురం, మే 21, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం గ్రామదేవత వ్యాపారమ్మ తల్లి పండుగ నేపథ్యంలో బుధవారం గుమ్మలక్ష్మీపురం పురవీధులు జన సంద్రంగా మారాయి. వేలాదిమంది బంధువులు, స్నేహితులు వచ్చి అమ్మవారి అనుపు పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కారణంగా పురవీధుల్లో, ప్రధాన రోడ్లపైన గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అయింది. భక్తులు అమ్మ వారికి మొక్కులు సమర్పిం చుకున్నారు. మహిళా భక్తులు పసుపు నీళు (ముర్రాట నీళ్లు) తలపై పట్టుకొని అమ్మవారి గుడి కెళ్ళి చల్లదనం చేసిన అనంతరం కోళ్లు, మేకలను తీసుకువెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఔత్సాకులు వివిధ రూపాల్లో వేషాలు వేసి ప్రేక్షకులకు ఆకట్టుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎలివిన్ పేట పోలీసులు పండగ నిర్వహణ కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది.

## ప్రజా సమస్యలు పరిష్కారమే నా ఎజెండా: ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, మే 21, మేజర్ న్యూస్ :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే నా ఎజెండా అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు వినతల రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపారు. మరి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ద్యేయంగా పనిచేస్తుందని అన్నారు.

## సీతంపేట ఏరియా ఆసుపత్రిలో ఇఎన్‌టి ఎండో స్కోపి



**సీతంపేట మే 21మేజర్ న్యూస్:** సీతంపేట ఏరియా ఆసుపత్రి దినదినాభి వృద్ధి చెందుతుంది. ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో బుధవారం ఇ ఎన్ టి ఎండో స్కోపీ ని ఇ ఎన్ టి స్పెషలిస్ట్ బి శివకుమార్ ప్రారంభించారు. ఎండో స్కోపి పనితీరును శివకుమార్ సిబ్బందికి వివరించారు. ఈ అవకాశాన్ని కంటి వ్యాధులు తో బాధ పడే వారు సద్వినియోగం చేసుకోవాలని సూపర్ రెండెంట్ శ్రీనివాస రావు పిలుపు నిచ్చారు.


## అరుకు పార్లమెంటు మహానాడును విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే బోనెల



**సీతానగరం/పార్వతీపురం మే 21 మేజర్ న్యూస్:** సౌందర్య హాల్లో ఉదయం 10 గంటలకు జరగబోయే అరుకుపార్లమెంటు మహానాడు మొట్టమొదటిసారిగా పార్వతీపురంలో అరకు పార్లమెంటు మహానాడు సభ జరిపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. ప్రజలందరికీ పండగలు అంటే సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ ఇలా ఎన్నో పండగలు ఉన్నాయని, అయితే మన తెలుగు తమ్ముళ్లకు మహానాడు పెద్ద పండుగ అని, అటువంటి మహానాడు తలపించే విధంగా అరుకు పార్లమెంటు మహనాడు ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ పండుగను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహానాడులో భవిష్యత్తులో ఎటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామో, పథకాలు ఏ విధంగా అమలు చేస్తున్నామో ఇలా పలు అంశాలపై చర్చించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఈ అరుకు పార్లమెంటు మహానాడులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్





**పార్వతీపురం, మే 21, మేజర్ న్యూస్ :** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, కావున ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపు నిచ్చారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో ఆయుష్, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా యోగాంధ్రలి మాసోత్సవ కార్యక్రమాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక ఆర్.సీ.ఎం ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్ద ఏర్పాటుచేసిన ర్యాలీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని పచ్చ జెండా ఊపి యోగాంధ్ర ర్యాలీని ప్రారంభించారు. ఆర్.సీ.ఎం ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టరేట్ వరకు కొనసాగింది. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా అధికారులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని యోగాసనాలను చేశారు. ఈ సందర్భంగా యోగాంధ్ర పోస్టరును, యాప్ ను ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించిన కలెక్టర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల రోజుల ముందు నుంచే గ్రామ, మండల స్థాయిలో యోగా కార్యక్రమాలను నిర్వహించి యోగాంధ్రకు రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిందని అన్నారు. నెల రోజుల పాటు జరిగే ఈ మాసోత్సవ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, కావున ప్రతీ ఒక్కరూ యోగాపై దృష్టి సారించి ఫిట్ ఇండియా, ఫిట్ ఆంధ్ర ఉద్యమంలా యోగాను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ యోగాంధ్ర యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా ఆయుష్ వైద్యాధికారి డా. బి. సుశీల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా. ఎం.వినోద్ కుమార్, డా. టి.జగన్మోహనరావు, మునిసిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ఆయుష్, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ అధికారులు, యోగా శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం: జగదీశ్వరి



**గరుగుబిల్లి, మే 21,మేజర్ న్యూస్:** అగ్ని ప్రమాద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు మరి యు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వ రి అన్నారు. మండల పరిధిలోని చినగుడబ గ్రామంలో ఇటీవల సంభ వించిన అగ్ని ప్రమాదంలో మూడు పెంకిటిల్లు అగ్నికి ఆహుతి కావడంతో బాదిత కుటుంబాలను బుధవారం శాసనసభ్యులు జగదీశ్వరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదం లో ముడిల కళావతి, ముడిల సర స్వతి, ముడిల భాస్కరరావులకు చెందిన పెంకుటిల్లు అగ్నికి ఆహుత య్యాయి. ఈఅగ్నిప్రమాదంలో బాది త కుటుంబాల వారు సర్వసము కోల్పోయారు. ఈమేరకు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి బాదిత కుటుంబాలకు నిత్యవసరాలను అందజేయడంతో పాటు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయమును అందజేశారు. అనం తరం ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ అగ్ని ప్రమాద బాదిత కుటుం బాలకు ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని ఈసందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు మగ్రాపు పురుషోత్తమునాయుడు, మరడాన తవిటినాయుడు, అంబటి తవిటి నాయుడు (రాంబాబు), ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు), మర డాన సింహాచలంనాయుడు, స్థానిక సర్పంచ్ ముడిల దుర్గాప్రసాద్, ఎంపి టిసి సభ్యులు పిల్లా భుజంగరావు, మండల తహసిల్దార్ పి బాల, మండ ల తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్ ,జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కేన శంకర్రావు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన గొల్జాం బొమ్మా నమ్మ తల్లి జాతర



**లక్కవరపుకోట, మే 21, మేజర్ న్యూస్ :** మండలంలోని గొల్జాం గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బొమ్మా న్నమ్మ తల్లి జాతర సోమవారం తొలి ఏలు సంబరం తో ప్రారంభమైనది మంగళవారం వైభవంగా అమ్మ వారికి పసుపు కుంకుమలు సమ ర్పించి మొక్కలు తీర్చుకోవడంతో తోపాటు ఘటాలు ఊరేగింపు మేళ తాళాలతో వైభవంగా నిర్వహిం చారు బుధవారం దుమ్ముల పండగ తో మూడు రోజుల జాతర వైభవం గా ముగిసింది ప్రతి ఏడాది నిర్వహించే పండగ గత 26 సంవ త్సరాలుగా నిర్వహించకపోవడంతో ప్రస్తుత సర్పంచ్ తూర్పాటి సంతోషమ్మా రామకృష్ణదంపతులు ఇతర గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఈ పండగ నిర్వహణకు శ్రీకారం చుట్టారు దీనితో ఎక్కడెక్కడో ఉన్న గోల్దం గ్రామస్తులు వారికి సంబంధించిన బంధువులు స్నేహితులు శ్రేయోభి లాషులు అధిక సంఖ్యలో తరలివచ్చారు ఈ సందర్భంగా పలు సాంస్కృ తిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు మూడు రోజులు ఎంతో వైభవంగా నిర్వహించారు జాతరలో ఎటువంటి అపశృతి దొరలకుండా ప్రశాంతంగా ముగియడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు సంతోషం వ్యక్తం చేసారు.

## ప్రభుత్వ పాఠశాలలో రెండు మీడియంలు ఉండాలి



**రామభద్రపురం, మే 21 , మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో రెండు మీడియంలు ఉండే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్ కోరారు. మండల విద్యాశాఖా కార్యాలయంలో బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. 45 మంది పిల్లలకు హైస్కూల్లో 2 సక్షన్లు ఉండాలని, ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం పోస్టు ఎస్టిటీలతో నింపాలని డిమాండ్ చేశారు. స్కూల్ అసిస్టెంట్లను హైస్కూల్కే పరిమితం చేయాలని, 6,7,8 యూపీ స్కూల్లకు సబ్జెక్టు టీచర్లు ఇవ్వాలని అన్నారు. అలాగే ఫౌండేషన్ పాఠశాలలో 1:30 కాకుండా 1:20 చేయాలన్నారు. ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో చెప్పుకోదగ్గ మార్పులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. డీఏ బకాయిలు చెల్లించడం లేదని, సరండర్ లీవులో 2021 డిసెంబర్ నుంచి ఇవ్వలేదని, పీఆర్ సీ కమిటీ వేయలేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిసారించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు శశి, సుధాకర్, కోట శ్రీరాములునాయుడు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిమ అల్లం రకంపై అవగాహన



**సీతంపేట మే 21 మేజర్ న్యూస్:** కృషి విజ్ఞాన కేంద్రం, ఆమదాలవలస మరియు సీతంపేట గిరిజన అభివృద్ధి సంస్థ వారు సంయుక్తంగా అల్లం లో అధిక దిగుబడి నిచ్చే మహిమ రకం ను సీతంపేట, హిరమండలం మరియు కొత్తూరు మండలాల్లో అల్లం పండిస్తున్న రైతులుకు భూతలగూడ, దీసరిగూడ, గొట్టిపల్లి, అడ్డంగి, చాపరాయిగూడ వంటి గిరిజన శిఖరాగ్ర గ్రామాలలో బుధవారం అల్లం విత్తనము ఇవ్వటం జరిగింది., ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ వి హరికుమార్ కేవీకే రైతులకు అల్లం రకం మహిమ యొక్క సాగు వివరాలు తెలియచేసి రైతులకు అందించారు. ప్రాజెక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ వెంకటి గణేష్ గిరిజన ప్రాంతాలలో నూతన అల్లం రకాల ఆవశ్యకత ను రైతులకు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి అయంతి కుమారి, అల్లం పంట యొక్క ఆవశ్యకత ను రైతులకు తెలియచేసారు. ఆనంద్, వెలుగు యన్ జి ఓ మరియు రైతులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## వేసవి శిబిరంలో పిల్లలకు శిక్షణ



**పాలకొండ, మే 21, మేజర్ న్యూస్:** శాఖా గ్రంథాలయం పాలకొండ వేసవి శిబిరంలో భాగంగా 26వ రోజు పిల్లలకు వేసవి ఎండలో తిరగడం వలన వడదెబ్బ నుంచి మరియు వర్షం పడినప్పుడు పిడుగుల నుండి మనకు మనం ఎలా రక్షించు కోవాలో సచివాలయం అడ్మిన్ కె.శివ కుమార్ చెప్పటం జరిగింది.ఎక్కువ మంది పిల్లలు పాల్గొనటం జరిగింది. ఇంచార్జి గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు సహాయకుడు ఈశ్వర్ పాల్గొన్నారు.

## తోటపల్లిలో హనుమాన్ జయంతికి ఏర్పాట్లు పూర్తి



**గరుగుబిల్లి, మే 21, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తోటపల్లి శ్రీవెంక టేశ్వరస్వామి వారి సన్నిధిలోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పా ట్లు పూర్తి చేయడం జరిగిందని తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డొల్లు పారినాయుడు తెలిపారు. ఉదయం అయిదు గంటలకు స్వామి వారికి పంచామృతాభి షేకం కార్య క్రమం నిర్వహించడం జరుగుతుంద ని చెప్పారు.అదేవిధంగా ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీస్వామివారికి ఆకు పూజ, సింధూర కుంకుమార్చన పూజతో పాటు, తదితర పూజా కార్యక్రమాలు జరుగుతాయని డాక్టర్ పారినాయుడు వెల్లడించారు. సాయంత్రం అయిదు గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో శ్రీఆంజనేయ స్వామి దండకం, పంచముఖ స్తోత్రం అనంతరం మంగళహారతి కార్యక్ర మంను ఘనంగా నిర్వహించను న్నామని తెలిపారు.ఈమేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదములు స్వీక రించాలని కోరారు.

## నేడు రామతీర్థంలో హనుమాన్ జయంతి



**నెల్లిమర్ల, మే 21, మేజర్ న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో హనుమాన్ జయంతి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి వై శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి సంవత్సరం వైశాఖ మాసం బహుళ దశమి పూర్వాభాద్ర నక్షత్రమున ఆంజనేయ స్వామి వారి జయంతి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రాతఃకాల అర్చన, బాలభోగం తర్వాత పంచామృతాలైన పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార, పళ్ళ రసాలతో అభిషేకం జరిపిస్తామన్నారు. అలంకరణ అనంతరం తమలపాకులు, సింధూరంతో విశేష అర్చన జరిపిస్తామన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని, స్వామి వారి అనుగ్రహం పొందాలని ఈఓ కోరారు.

## జంఝావతి సాధన సమితి ఏర్పాటు



**పార్వతీపురం, మే 21, మేజర్ న్యూస్ :** దశాబ్దాలుగా రైతులను ఊరిస్తున్న జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్టు సాధన కోసం జంఝావతి సాధన సమితి ఏర్పాటు జరిగింది. బుధవారం పార్వతీపురం పట్టణంలోని ఏపీ ఎన్జీవో హెూం లో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జంఝావతి సాధన సమితి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ డి.పారి నాయుడు, అధ్యక్షులుగా చుక్క భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా పల్లి రాజగోపాల్ నాయుడు, ఉపాధ్యక్షులుగా ఈర్ల సంజీవ నాయుడు, చుక్క చంద్రరావు, కొల్లి సింహాచలం, మాన్యం రామకృష్ణ, మంత్రపూడి వెంకటరమణలు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు గా డాక్టర్ మంచి పల్లి శ్రీరాములు, సవరపు రామారావు, పాలక రంజిత్ కుమార్, ఇవి నాయుడు, కార్యదర్శులుగా సిగడం భాస్కరరావు, తీళ్ళ గౌరీ శంకరరావు, నెల్లి లక్ష్మునాయుడు, అట్టాడ రవికుమార్ లు, ప్రచార కమిటీ కన్వీనర్లుగా వి.శ్రీహరి, మేడిశెట్టి రామచంద్రారావు, వలిరెడ్డి కృష్ణ, రాజాన చిన్నం నాయుడు, బలగ శంకరరావు, వావిలపల్లి విశ్వనాథం లు, కార్యాచరణ కన్వీనర్ గా మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు, కో కన్వీనర్ గా జాగారపు ఈశ్వర ప్రసాద్, గవిరెడ్డి రఘు సత్య సింహా చక్రవర్తి, వంగల దాలినాయుడు లు, చీఫ్ అడ్వైజర్లుగా పి వి కే మణికుమార్, జగన్నాథ ప్రసాద్ రాయగురు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన జంఝావతి సాధన సమితి ప్రతినిధులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వెనుకబాటుతనానికి, వలసలు పెరగడానికి జంఝావతి ప్రాజెక్టు పూర్తి కాకపోవడమే అన్నారు. జంఝావతి పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి ఖాయమన్నారు. రాష్ట్రంలో ఒడిస్సాలో కేంద్రంలో అనుకూల ప్రభుత్వాలు ఉండటంతో జంఝావతి సమస్య తీరుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్ట్ సాధన కోసం కృషి చేస్తామన్నారు. త్వరలో కార్యాచరణ రూపొందించి, ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులు, పలువురు రైతులు, జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన పెద్దలు దేవుపల్లి సీతారాం పట్నాయక్, బొమ్మను పార్వతీశం, జి.జగన్నాథం నాయుడు, బి. నారాయణమూర్తి, బి. రాజారావు, రెడ్డి అప్పలనాయుడు, జి. అప్పలరాజు, తవిటి నాయుడు పాల్గొన్నారు.

## మద్యం గొలుసు దుకాణంపై దాడులు



**పూసపాటిరేగ, మే 21, మేజర్ న్యూస్ :** మండలంలోని అనధికారిక మద్యం దుకాణాలపై భోగాపురం ఎక్సైజ్ శాఖ అధికారులు బుధవారం ఆకస్మిక దాడులను నిర్వహించారు. తనిమెట్ట గ్రామంలో అనధికారిక మద్యం దుకాణంలో ఆకస్మిక దాడులను నిర్వహించగా 9 మద్యం సీసాలతో పాటు 180 పరిమాణం గల మద్యాన్ని స్వాధీనం చేసుకుని వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఎవరైనా అనధికారికంగా మద్యాన్ని అమ్మకాలు నిర్వహించిన, ప్రోత్సహించిన కఠినంగా చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. అనాత్కారిక మధ్యాహ్నాం అమ్ముతున్నట్లు ఎవరైనా సమాచార అందిస్తే తగు చర్యలు తీసుకోవడమే కాకుండా సమాచారాన్ని అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. దాడులు నిర్వహించిన వారిలో సీఐ రవికుమార్, ఎస్సై చంద్రమోహన్, ఏ ఎస్ ఐ సురేష్, కానిస్టేబుల్ సూర్యనారాయణ, మహేష్ పాల్గొన్నారు

## అచ్చుతాపురంలో సైబర్ నేరగాళ్లపై పోలీసులు దాడి



**అచ్చుతాపురం, మే 21, మేజర్‌న్యూస్:** మండలంలో భోగాపురం రామన్నపాలెం వెదురువాడ కుమార్ పురం పంచాయతీల్లో ఉన్న అపార్ట్మెంట్లో సైబర్ క్రైమ్ జోరుగా కొనసాగుతుంది అచ్చుతాపురం స్టేషన్కు కోస్తా దూరంలో ఉన్న గ్రామాలు ఇవన్నీ పోలీసుల కందిన సమాచారం మేరకు మంగళవారం రాత్రి 7 గంటల నుండి 20 పోలీసు వాహనాలపై అధికారులు వచ్చి అపార్ట్మెంట్లపై దాడి చేశారు అక్కడ ఉన్న అపార్ట్మెంట్లను చుట్టుముట్టి ఈశ్వన్య రాష్ట్రాలకు చెందిన కొందరు వ్యక్తులు స్థానికంగా కొన్ని ప్లాట్లను అద్దెకు తీసుకొని సాఫ్ట్వేర్ కంపెనీ పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు అందిన సమాచారంతో పోలీసులు దాడి జరిగినట్టు సమాచారం నిందితులు ఆన్లైన్ ద్వారా గ్యాంబ్లింగ్ ఆన్లైన్ ట్రాపింగ్ వంట అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నట్టు పోలీసు వచ్చిన సమాచారం మేరకు దాడి చేసినట్టు తెలిసింది. ఈ మేరకు మంగళవారం అర్ధరాత్రి సుమారు 20 వాహనాలతో పోలీసులు వచ్చి సోదరులు నిర్వహించారు ఇది ఎలా ఉండగా స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం అపార్ట్మెంట్లో ఉంటున్న వ్యక్తులు రాత్రివేళల్లో వచ్చేలాగా మద్యం మత్తు పదార్థాలు సేవిస్తూ అసభ్య అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్టు చెప్పారు పలువురు అక్కడ వ్యభిచారం నిర్వహిస్తున్నట్టు అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు పోలీసులు పూర్తి విచారణ చేపట్టి అసంఘటి కార్యక్రమాలపై కఠించారు తీసుకోవాలని స్థానిక కోరుచున్నారు బుధవారం కూడా పోలీసులు అప్పటి మట్టి దగ్గర దొరికిన వ్యక్తులతో ఇంకా సమాచారాన్ని స్వీకరిస్తున్నారు గురువారం విలేకరుల సమావేశంలో ప్రెస్ మీట్ పెట్టి వివరాలు తెలియపరుస్తామని తెలిపారు అయితే పోలీసులు వివరాలు తెలపడానికి సందేహించారు దొరికిన వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది.

## వర్షం అంటే నీటి జల్లు కాదు.. ఇళ్లలోకి డ్రైనేజీ వరద!



**అచ్చుతాపురం, మే 21, మేజర్‌న్యూస్:** వర్షం పడితే తడవడమే కాదు... మోసయ్యపేటలో అయితే ఇంటి లోపలికే డ్రైనేజ్ నీరు చేరుతోంది! బుధవారం మధ్యాహ్నం కురిసిన చిరు వర్షంతోనే మురుగునీరు గేట్లు దాటి, ప్రజల ఇళ్లలోకి ప్రవేశించింది. ఫలితంగా అసహ్యం, అసౌకర్యం, రోగాల భయం ప్రజలను వదలడం లేదు. ఇక్కడ వర్షం పడితే ఇంట్లో బాత్‌రూమ్ కన్నా ఘోరం. మురుగు నీటితో పిల్లలూ, పెద్దలూ తడిసిపోతున్నారు. మా సమస్యను ఎవరూ పట్టించుకోరా?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా వైఫల్యానికి గురైనందునే ఈ పరిస్థితి ఏర్పడిందని మండిపడుతున్నారు. తక్కువ వర్షానికే ఇలాంటి దుస్థితి అయితే, గాలి వానలు వస్తే ఏమవుతుందో ఊహించలేమంటున్నారు. ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి డ్రైనేజ్‌ను శుద్ధి చేసి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్లో విజేతగా మోసయ్యపేట రన్నర్ గా వెంకటాపురం



**భోగాపురంలో, మే 21, మేజర్‌న్యూస్:** శ్రీ మర్రిమాంబ అమ్మవారి జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో సుమారుగా 60 టీములు పాల్గొనగా సెమీఫైనల్కు నాలుగు టీములు చేరుకున్నాయి బుధవారం జరిగిన ఈ మ్యాచ్లో చీమలపల్లి వెంకటాపురం టీములు పోటీపడిగా వీరిలో చిములపల్లిపై వెంకటాపురం టీం, విజయం సాధించింది ఇంకో మ్యాచ్లో మోసయ్యపేట భోగాపురం తలబడ్డాయి వీరిలో మోసయ్యపేట టీం విజయం సాధించింది. సెమిస్ లో గెలిచి ఫైనల్కు మోసయ్యపేట వెంకటాపురం చేరుకోగా ఈ రెండు టీములు బుధవారం మధ్యాహ్నం ఫైనల్ మ్యాచ్లో ఫస్ట్ టాస్ గెలిచి బ్యాటింగ్ దిగిన వెంకటాపురం నిర్మిత ఓవర్ లో 49 పరుగులు చేయగా సేజింగ్ దిగిన మోసయ్యపేట టీం వారు కూడా నిర్నత ఓవర్లకు 49 పరుగులు మాత్రమే చేశారు రెండు టీములు పరుగులు సమానం అవగా సూపర్ ఓవర్ మ్యాచ్ జరిపారు. మొదట బ్యాటింగ్ చేసిన మోసయ్యపేట సూపర్ ఓవర్ లో 21 పరుగులు చేశారు. వెంకటాపురం సూపర్ ఓవర్ లో విజయం సాధించలేక పది పరుగులకే విఫలమయ్యారు. మోసయ్యపేట విజయం సాధించి మొదటి పేజీ సాధించారు రెండువ పేజీగా వెంకటాపురం మూడు నాలుగు స్థానాల్లో చీమలపల్లి భోగాపురం గెలిచారు. మేనేజ్ ది మ్యాచును అచ్చుతాపురం మండల బిజెపి అధ్యక్షులు కొండ్రపు నాయుడు చేతుల మీదుగా అందించారు.

## గ్రంథాలయంలో చదరంగం ఆటపై అవగాహన కల్పించారు



**అచ్చుతాపురం, మే 21, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం శాఖ గ్రంథాలయం వేసవి శిబిరాల్లో భాగంగా విజ్ఞాన వేసవి శిబిరాలకు హాజరైన విద్యార్థులకు ప్రముఖ సామాజికవేత్త, విద్యావేత్త కొల్లి సత్య రావు విచ్చేసారు వచ్చిన విద్యార్థులకు చదరంగం ఆటపైశిక్షణ ఇవ్వటం జరిగింది ఆయన మాట్లాడుతూ చదరంగం ఒక విజ్ఞానంతో కూడుకున్నదని పరజ్ఞానముతో ఆడినప్పుడు ఓటమి తప్పదని ఆయన అన్నారు మన జ్ఞానాన్నిఅంతా చదరంగం ఆట పైనే పెడితేనే జయప్రజయాలకు అంటే ఏమిటో తెలుసుకుంటారు ఆపైఎత్తుకు పైఎత్తులు వేసుకుంటూ చదరంగాన్ని నడిపిస్తూ ఉండాలి అప్పుడే మీలో ఉన్న నిజమైన జ్ఞానోదయాన్ని కలిగించినట్లు అవుతుంది ఇటువంటి వేసవి సెలవుల్లో పిల్లలకు చక్కటి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నలందులకు ఆయన అభినందించారు తదుపరి స్థానిక లైబ్రరియన్ కోటేశ్వరరావు పాల్గొన్న రూ పిల్లలందరికీ కూడా బిస్కెట్ ప్యాకెట్లు పంచడం జరిగింది.

## అప్పనమ్మ తల్లి గుడి ముఖద్వారం ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, మే 21, మేజర్‌న్యూస్:** పెదపాడు గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ అప్పన్నమ్మ తల్లి గుడి ముఖద్వారం ప్రారంభిస్తూ అమ్మవారి దర్శనం చేసుకున్న శాసనసభ్యులు గొండు శంకర్ ఈ కార్యక్రమంలో పెదపాడు గ్రామపంచాయతీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా చైతన్యదీపిక చిన్నారి ప్రపంచం బహుమతుల ప్రధానోత్సవం



**శ్రీకాకుళం, మే 21, మేజర్‌న్యూస్:** పిల్లల విజయంలో తల్లిదండ్రులదే కీలక బాధ్యత అని జనసేన నాయకులు, ప్రముఖ గైనిక్ వైద్యనిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. నగరంలోని పాలకొండరోడ్డులోని రాయల్ ప్లాజా ఫంక్షన్ హాల్‌లో బుధవారం చైతన్యదీపిక యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నారి ప్రపంచం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులను అన్ని రంగాల్లోనూ తల్లిదండ్రులు ప్రోత్సహించాలని చెప్పారు. పిల్లలను వారి చిన్నతనం నుంచే ఎంచుకున్న రంగంలో రాణించేలా వారిని వెన్నుతట్టాలన్నారు. తాను ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఉన్నతస్థాయిలో నిలిచానని ఆ విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలంటే తనకెంతో ఇష్టమని చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న నిరుపేద చిన్నారులకు ప్రతీ ఏడాది జూన్ 1న రూ.10వేలు అందజేస్తానని చెప్పారు. వారి చదువు పూర్తయ్యే వరకు ఈ ప్రోత్సాహం అందజేయనున్నట్టు వివరించారు. టీడీపీ తెలుగుమహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ పిల్లలను వారి ఆసక్తి, అభిరుచికి అనుగుణంగా ఆయా రంగాల్లో ప్రోత్సహించాలని చెప్పారు. నేటి బాలలే రేపటి పౌరులని కొనియాడారు. అనునిత్యం ప్రజాహిత కార్యక్రమాలు అందించడంలో చైతన్యదీపిక దినపత్రిక యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఒకవైపు జర్నలిజంలో బీజీగా ఉంటూనే సమాజ హిత కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రావడం గొప్ప విషయమని కొనియాడారు. చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికి తీసి వారి ప్రతిభను గుర్తించేలా చిన్నారి ప్రపంచం కాంటెస్ట్ నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు గంజి ఆర్ ఎజ్రా మాట్లాడుతూ చైతన్యదీపిక యాజమాన్యం అనడం కన్నా వీరిని నగరంలో ఎక్కువ మంది త్రిమూర్తులని పిలుస్తుంటారన్నారు. ఒక్కొక్కరు ఒక్కో రంగంలో నిష్ణాతులని కృష్ణ, మణి, సాయి అంటే అటు ప్రజాప్రతినిధుల్లోనూ, ఇటు అధికారుల్లోనూ, ప్రజల్లోనూ మంచి గౌరవభావం ఉందని చెప్పారు. వారు విలువలతో కూడిన జర్నలిజం చేస్తూ యువ జర్నలిస్టులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. అనంతరం డాక్టర్ బస్వా శ్రీనివాసరరెడ్డి (ట్రాఫిక్‌జామ్ శ్రీను)ను దుశ్శాలువతో ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేశారు. అనంతరం విజేతలకు మొమెంటో, మెడల్, సర్టిఫకేట్లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించారు. భవిష్యత్‌లో చైతన్యదీపిక యాజమాన్యం మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించాలని వక్తలు ఆకాంక్షించారు. రాయితీ చంద్రశేఖర్, విద్యాకమిటీ చైర్మన్ ఖండవిల్లి సిద్ధార్థ, మణిశర్మ, ఈశ్వరరావు, సాయిబాబా, నవీన్, విజయ్‌లు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలి



**బొబ్బిలి,మే 21: మేజర్ న్యూస్:** పట్టణం లోని ప్రతి వార్డు లలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా బుధవారం శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో కుమ్మరి వీధి సచివాలయ పరిధిలో గల జంగాల శివాలయం ఏరియా, పూల్ బాగ్, వల్లభాయి స్కూల్ రోడ్డు, గ్యాస్ ఏజన్సీ రోడ్డు మరియు విద్వాన్ డిగ్రీ కాలేజి రోడ్డు లో పర్యటించారు. ఈ మేరకు సచివాలయ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంతో సంబంధిత సెక్రటరీ పై తీవ్రంగా మండిపడ్డారు. వెంటనే గార్బేజ్ వనరబుల్ పాయింట్లు క్లియర్ చేయించాలని, కాలువలలో సిల్టు తొలగించాలని, కాలువలపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, డ్రెయిన్ ఔట్ లెట్లను క్లియర్ చేయించి నీరు పారే విధంగా చేయించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**ఆమదాలవలస రూరల్, మే 21, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస గ్రామ పంచాయతీ కామిరెడ్డి పేట గ్రామంలో శ్రీ అభయఆంజనేయ స్వామి వారి ఆలయ వార్షికోత్సవాలు ధర్మకర్త కామిరెడ్డి నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. మూడు రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారికి సుప్రభాత సేవ, విగ్నేశ్వర పూజ, అఖండ దీపారాధన, స్వామివారి పూజా సంకల్పం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో పుణ్యాహవచనం, కలసస్థాపన, సింధూర, తమలపాకులతో అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించే ఈ ఉత్సవాలు ఈ ఏడాది భక్తుల సహకారంతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ పంచాయతీకి చెందిన భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త నర్సింగరావు తెలియజేశారు. ఈ పూజల్లో భక్తులు పాల్గొనాలని కోరారు.

## టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి

### : కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

**-ఆమదాలవలసలో మినీ మహానాడు**



**ఆమదాలవలస, మే 21, మేజర్‌న్యూస్:** టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆమదాలవలస మండలం కొర్లకోట కళ్యాణ మండపంలో నియోజవర్గం ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన బుధవారం మినీ మహానాడు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామ్మోనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పార్టీ టిడిపి అని అన్నారు. పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించే ఉద్దేశంతో ఏర్పడిన తెలుగుదేశంతోనే సంక్షేమ పథకాలు అమలులో అగ్రగామిగా టిడిపి ప్రభుత్వం నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను మొట్టమొదటి ప్రవేశపెట్టిన ఘనత స్వర్గీయ ఎన్టీ రామారావుది అని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పడి గడిచిన సంవత్సర కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా అమలు చేయడం జరుగుతుందని వివరించారు. ఎమ్మెల్యే, పి యు సి చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ తెలుగుదేశంతోనే రాష్ట్రానికి స్వర్ణ యుగమని అన్నారు. గత వైకాపాలనలో నియోజవర్గం అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. నియోజవర్గంలో గడిచిన కాలంలో ఏమి అభివృద్ధి చేశారో బహిరంగ చర్చకు రావాలని వైసిపి నాయకులకు సవాల్ విసిరారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు వైకాపా నేతలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకొని వెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మనమందరం రుణపడి ఉంటామని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా టిడిపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుద్యోగుల కోసం అనేక పరిశ్రమలను రప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నారని వివరించారు. మినీ మహానాడు పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. పాకిస్తాన్ కాల్పుల్లో వీరమరణం పొందిన వీర జవాన్లకు నివాళులర్పించారు. అంతకుముందు స్వర్గీయ తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మినీ మహానాడు పరిశీలకుడు చంద్రశేఖర్, డిసిసి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, ఆనెపు రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని విద్యాసాగర్, మొదలవలస రమేష్, నూక రాజు, సనపల డిల్లేశ్వరరావు, తమ్మినేని అమర్నాథ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, శిమ్మ మాధవి, శెట్టి పద్మ, సంపదరావు మురళీధర్, చాపర విజయలక్ష్మి బాయ్, నియోజవర్గం కార్యకర్తలు, టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## జీడి గిట్టుబాటు ధరపై ఇచ్చిన హామీను అమలు చేయాలి



**పలాస, మే 21, మేజర్‌న్యూస్:** జీడి పిక్కలు 80 కేజీల బస్తాకు 16 వేలు రూపాయలు ధర నిర్ణయించి ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయాలని, ఆవిధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి వెంటనే ప్రకటన విడుదల చేయాలని ఏ పి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె మోహన రావు, జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలోజీడి రైతు సంఘం సమావేశం జరిగింది.ఈ సందర్బంగా స్థానిక విలేఖరులతో వారు మాట్లాడుతూ జీడికి గిట్టుబాటు ధర,జీడి కార్పొరేషన్ ఏర్పాటు పై ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు.ఎన్నికలలో వాగ్దానం చేసి సంవత్సరం కావస్తున్నా ఇచ్చిన హామీ నెరవేరలేదని అన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్ని పంటలకు అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేసినట్లు ఇటీవల ప్రకటన చేశారని,అందులో జీడి పంటపై ఎటువంటి అభివృద్ధి చర్యలు చేపడతారో లేక పోవడం విడ్డురంగా ఉందని అన్నారు. విదేశీ పిక్కలు దిగుమతి వల్ల స్థానిక పిక్కలు కొనుగోలు విషయంలో దళారులు, వ్యాపారులు రైతులను దగా చేస్తున్నారని, అందుకే స్థానిక పిక్కలు కొనుగోలు చేసిన తరువాతనే విదేశీ పిక్కలు దిగుమతికి అనుమతివ్వాలని కోరారు.జీడి పంటని వాణిజ్య పంటగా చెప్పి గిట్టుబాటు ధర పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని అన్నారు. అందుకే జీడి పంటను కేంద్ర మద్దతు ధరల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. గత మూడు నాలుగు సంవత్సరాలనుండి జీడి రైతంగం ఆందోళన చేస్తున్నా గత ప్రభుత్వం గాని, ప్రస్తుత ప్రభుత్వం గానీ జీడి రైతుల సమస్యలు పట్టించుకోక పోవడం శోచనీయమని అన్నారు. ప్రస్తుత పాలకులు మా ప్రభుత్వం వస్తే జీడికి గిట్టుబాటు ధర, జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పిన మాట తుంగలో తొక్కేశారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జీడి కి గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ నెల చివరి వారం నుండి దశలవారి పోరాటానికి జీడి రైతంగాన్ని సన్నద్ధం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో జీడి రైతు సంఘం నాయకులు బత్తిని లక్ష్మీనారాయణ,టి రాజు, డి తారకేశ్వరరావు, జె సంతోష్, టి తాతరావు,సీఐటీయూ నాయకులు ఎన్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని అడ్డుకుంటున్న మంత్రి అచ్చం నాయుడు



**సంతబొమ్మాలి, మే 21, మేజర్‌న్యూస్:** అభివృద్ధి కాముకులమని చెప్పుకునే మంత్రి అచ్చం నాయుడు మండలంలోని అభివృద్ధి పనులను ఏ విధంగా అడ్డుకుంటున్నారో సమాధానం చెప్పాలని జడ్పిటిసి వసంత రెడ్డి ,ఎంపీటీసీలు, సర్పంచులు కోరారు. బుధవారం స్థానిక ఎంపీడీవో జయంతి ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల, పంచాయతీ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు కోసం పంచాయతీ తీర్మానాలు చేసి అధికారులకు ఇచ్చామని, వాటికి ఎస్టిమేషన్ వేయకుండా మంత్రి అచ్చం నాయుడు అడ్డుకుంటున్నారని అధికారులు పరోక్షంగా చెబుతున్నారని అంటున్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని వీరు ప్రశ్నిస్తున్నారు. దీనిపై సమాధానం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం అప్పారావు, నక్క భీమారావు, పి. రామకృష్ణ, బి మోహన్ రెడ్డి, ఎం. నాగభూషణరావు, అంగ జనార్ధన్, బి. సుధాకర్ ఉన్నారు.

## అమరవీరుల సభను విజయవంతం చేయాలి



**పలాస, మే 21, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళ ఉద్యమంలో అమరులైన పంచాది. కృష్ణమూర్తి, శృంగవరపు నరసింహులు, బైనపల్లి.పాపారావు, దున్న.గోపాలరావు, నిరంజన్ సాహు తదితరుల వర్ధంతి వేడుకలు ఈనెల 27 నిర్వహిస్తున్నామని,ఈ అమరవీరుల సభను విజయవంతం చేయాలని పలువురు వక్తలు కోరారు.పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో బుధవారం అమరుల దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి పాలకులు వారిని పట్టుకొని ఎన్ కౌంటర్ పేరుతో కాల్చి చంపారని గుర్తు చేశారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎన్ కౌంటర్ ల పరంపరం,బూటకపు ఎన్ కౌంటర్ లు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్మారక కమిటీ కన్వీనర్ జోగి. కోదండ రావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, లిబరేషన్ నాయకులు దుష్యంత్,మద్దిల. రామారావు, పిడిఎం రాష్ట్ర నాయకులు సాలిని వీరాస్వామి, పికేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మద్దిల. ధర్మారావు, పుచ్చ దుర్యోధన, ఏఐకేఎంఎస్ నాయకులు గోరకల బాలకృష్ణ, అమరుల బంధుమిత్రుల సంఘం నాయకులు తామాడ త్రిలోచనారావు ,మురిపింటి గంగయ్య, సార జగన్, దాసరి శ్రీరాములు, మోహిని, అప్పయ్య, బాలరాజు,పోతనపల్లి అప్పారావు,ఆర్ మాధవరావు,రాపాక ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెమళ్ళ పరిరక్షణ కేంద్రంగా సోంపేట బీలను ప్రకటించాలి

- **జాతీయ పక్షినీ, అరుదైన జీవవైవిధ్యాన్ని కాపాడండి**
- **జీవవైవిధ్య పరిరక్షణ మానవాళి బాధ్యత**
- **ఏ జీవి అంతరించినా మానవాళి కే నష్టం**

**-డాక్టర్ యారడి కృష్ణ మూర్తి, అధ్యక్షులు, పర్యావరణ పరిరక్షణ సంఘం**

**నందిగాం:సోంపేట:పలాస, మే 21, మేజర్‌న్యూస్:** నెమళ్ళ పరిరక్షణ కేంద్రంగా సోంపేట బీలను ప్రకటించి పరిరక్షించాలి అని పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు డాక్టర్ యారడి కృష్ణ మూర్తి కోరారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట లోకనాథేశ్వరరావు కళాసీ సంఘం భవనం లో పర్యావరణ పరిరక్షణ సంఘం, మత్స్యకారుల ఐక్యవేదికలు అరుదైన జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలి అని నిర్వహించిన ఫొటో ప్రదర్శన, సమావేశం లో ఆయన మాట్లాడారు. సోంపేట బీల భూములలో జాతీయ పక్షి అయిన నెమళ్ళు అత్యధికంగా ఉన్నాయనీ వాటిని కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. బీమా భూమి లో ఉన్న అరుదైన జీవవైవిధ్యాన్ని కాపాడండి, జీవవైవిధ్య పరిరక్షణ మానవాళి బాధ్యత అని ప్రకటించారు. పుడమి మీద ఏ జీవి అంతరించినా మానవాళి కే నష్టం అన్నది గుర్తించి వాటిని కాపాడాలన్నారు. నెమలి ఒక పెద్ద పక్షి, దాని పెద్ద పరిమాణం, రంగులు అందర్నీ ఆకట్టుకుంటుంది అన్నారు. నెమలి ఆహార శ్రేణిలో ఒక ముఖ్యమైన భాగం. ఇది చెద పురుగులు,చిన్న కీటకాలు, ఇతర పురుగులు తింటుంది, తద్వారా పంటలకూ, అడవికీ నష్టం కలగకుండా సహకరిస్తుంది కాబట్టి వాటి పరిరక్షణకు కృషి చెయ్యాలి అని కోరారు. నెమలి విత్తన వ్యాప్తికి సహాయపడుతుంది. ఇది విత్తనాలను ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తీసుకువెళ్లి, కొత్త మొక్కలను పెంచడానికి సహాయకారిగా ఉపయోగపడుతుంది కాబట్టి ఈ పక్షులు గూళ్ళు పెట్టుకునేందుకు అనువైన ఏర్పాటు చేయడం అవసరం అన్నారు. నెమళ్ళు తో పాటు బీలా భూములలో ఉన్న బీఈటర్స్, ఈ బీలలో అంతరించిపోయిన నీటిబాతు ఉన్నట్లు ఈ చిత్తడి నేలల్లో పర్యటించిన శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఆ బాతుల సంతతిని కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అంతరించిపోతున్న విభిన్న రకాలు పక్షులను సైతం కాపాడుకోవాలన్నారు. ఇతర జీవులకు పరిరక్షణకు అవసరమైన ఏర్పాట్లు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. పిపియస్, మత్యకారఐక్య వేదికల ప్రతినిధులు దేవేంద్రవర్మ, గంగాధర్ పట్నాయక్, బర్ల సుందర రావు, కోదండరావు, బొర్రా రంగనాథం, మజ్జి అంబికేశ్వరరావు, బైపల్లి సత్యరాజు, సోంపేట ప్రాంతవాసులు, మత్స్యకారులు, వ్యాపారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలు



**డుంబ్రిగుడ, మే 21 ,మేజర్‌న్యూస్:** మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా గ్రంథాలయ అధికారిని శెట్టి సునీత ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ శాఖ అధికారిని సునీత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్నింటిలోనూ ముందుంజా ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని ఆమెచెప్పారు. గ్రంథాలయ శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు హఠత్తు మరణం

**-గుండె ఆగి కుప్పకూలిన తల్లి.**



**డుంబ్రిగుడ, మే 21, మేజర్‌న్యూస్:** కన్నపేకు తెంచుకొని అల్లారి ముద్దుగా పెంచుకున్న కుమారుడు హఠత్తు మరణంతో తల్లి గుండె కుప్పకూలిన హృదయ విదారక సంఘటన మండల కేంద్రంలోని సంతవలసలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి వివరాలు. సంతవలస గ్రామానికి చెందిన గొల్లోరి పండు (43) ఇంటి నుంచి బయలుదేరి బజారుకు వచ్చారు. జాతీయ రహదారికి ఆనుకుని చికెన్ దుకాణం ఎదురుగా హఠత్తుగా పడిపోయి ముక్కు, నోటి వెంట రక్తం కక్కుతూ కుప్పకూలి పోయారు. స్థానికులు 108కు సమాచారం అందించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు సిబ్బంది నిర్ధారించారు. విషయాన్ని తెలుసుకున్న బాధిత కుటుంబీకులు మృతదేహం వద్ద బోరుమన్నారు. మృతుడి తల్లి గొల్లోరి మొత్తి(65) కొడుకు మృతదేహం వద్ద చేరుకుని విలపిస్తూ కుప్పకూలిపోయింది. బాధితురాలిని స్థానిక పీహెచ్సీలో తరలించారు. అక్కడి వైద్య సిబ్బంది సఫర్యాలు చేశారు. గుండెపోటుతో ఆమె మృతి చెందారని వైద్య సిబ్బంది నిర్ధారించడంతో కుటుంబీకులు బోరుమన్నారు. గంట వ్యవది లోనే కుమారుడు, తల్లి మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకుంది. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు, బాల కుమార్తె ఉన్నారు.

## సింధూర్ ఆపరేషన్ విజయవంతం ర్యాలీ




**డుంబ్రిగుడ, మే 21, మేజర్‌న్యూస్:** తిరంగా ర్యాలీ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతికగా నిలుస్తుందని స్థానిక ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అన్నారు. మండల కేంద్రంలోని మండల బిజెపి నాయకులతో ఆపరేషన్ సిందూ ర్ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం సింధూర్ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలతో ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ముజీబ్, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఎనర్జీఎస్ సిబ్బంది, బిజెపి మండల అధ్యక్షుడు కామేశ్వరరావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర మాసోత్సవంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయండి



**చింతపల్లి, మే 21, మేజర్‌న్యూస్:** యోగా అలవాటు చేసుకోవడం వలన మనసు ప్రశాంతంగా ఉండడమే గాక ఆరోగ్యము గా ఉండవచ్చునని చింతపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు ఎస్ వి శ్రీనివాసరావు అన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల రోజుల ముందుగానే యోగాంధ్ర దినోత్సవం పేరిట రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా మాసో త్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరం లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలం లోని ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు హాజరయ్యారు. . ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర క్యాంపెయిన్ పేరిట నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం మే 21 నుండి జూన్ 21 వరకు రాష్ట్రం లోని రెండు కోట్ల మందిని కార్యక్రమంలో భాగస్వాములయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహణకు ప్రణాళిక రూపొందించిం దన్నారు. ఈ క్యాంపెయిన్లో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు మండలంలో ఏదో ఒకచోట ప్రతిరోజు నిర్వహించాలని సూచించారు.. మే నెల 21 నుంచి 27 వరకూ ట్రైనింగ్ అండ్ ట్రైనర్స్ శిక్షణ, 28 నుంచి జూన్ 3 వరకూ మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ, జూన్ 4 నుంచి 16 వరకూ గ్రామ, వార్డు స్థాయిల్లో శిక్షణ, యోగ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు మండల స్థాయిలో ఎం.పి.డి.ఓ. చైర్మన్ గా ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని,. అదేవిధంగా గ్రామ పంచాయతి స్థాయిల లో పంచాయతి కార్యదర్శి చైర్మన్ గా మరొక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షు రాలు కోరాబు అనూష దేవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు ఎస్ వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది, ర్యాలీ నిర్వహించారు.

## పాత నేరస్తులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచినందుకు ప్రశంస

**- ప్రతిభ కనబరిచిన ఎస్సై వెంకటరమణకు**

**- ప్రశంసా పత్రం, నగదు బహుమతి**

**అందిస్తున్న అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్**



**చింతపల్లి, మే 21, మేజర్‌న్యూస్:** గంజాయి కేసుతో సంబంధం ఉన్న పాత నేరస్తుల ను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచినందుకుగాను అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ చేతుల మీదుగా తనకు ప్రశంసా పత్రం, నగదు బహుమతి అందజేశారని ఎస్సై వెంకటరమణ తెలిపారు స్థానిక ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు గంజాయి కేసుతో సంబంధం ఉన్న పాత నేరస్తులను పట్టుకునేందుకు తమిళనాడు రాష్ట్రం వెళ్ళి, గాలింపు చర్యలు చేపట్టి, గంజాయి తో సంబంధం ఉన్న పాత నేరస్తులను పట్టుకోవడంలో భాగంగా ప్రతిభ కనబరిచి నందుకు గాను స్థానిక ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా అల్లూరి జిల్లా ఎస్ పి అమిత్ బర్ధర్ దృష్టికి విషయాన్ని తీసుకు వెళ్లడంతో ఎస్పి అమిత్ బర్ధర్ తనకు పాడేరులో అభినందించడంతో పాటు ప్రశంసా పత్రం, నగదు బహుమతిని అందజేసినట్లు ఆయన తెలిపారు. తాను చేసిన కృషిని గుర్తించిన అల్లూరి జిల్లా ఎస్పి అమిత్ బర్ధర్, స్థానిక ఏఎస్పి నవజ్యోతి మిశ్రా లకు, విధులలో తనకు సహకరించిన పోలీసు ఉన్నత అధికారులు, తోటి ఉద్యోగులు, సిబ్బందికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మంచం పట్టిన మన్యం లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి



**చింతపల్లి, మే 21, మేజర్‌న్యూస్:** మంచం పట్టిన గిరిజన గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం సిపిఎం మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్. గూడెం కొత్తవీధి పార్టీ మండల నాయకులు గడుతురు సత్యనారాయణ తో కలిసి చింతపల్లి లో విలేకరులతో మాట్లాడారు. గిరిజన గ్రామాలలో ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో జ్వర బాధితులు ఉన్నారని, జలుబు జ్వరం, తలనొప్పి, పొడి దగ్గులతో గిరిజనులు బాధ పడుతూ మంచానపడ్డారని, ఆదుకోవలసిన వైద్యారోగ్యా శాఖ, రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఐటీడీఏ కనీసం కదలలేదని మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పదుల సంఖ్యలో రోజు జ్వర బాధితులు వస్తున్నారని, జ్వర బాధితులకు అందుబాటులో అన్ని రకాల మందులు ఉంచాలని.అన్నారు.అలాగే జ్వర బాధితులకు ఒక్కొక్కరికి ఉచితంగా 10 కేజీల బియ్యం రెండు కేజీల కందిపప్పు. కేజీ పంచదార ఒక లీటర్ వంటనూనె ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాతావరణం మార్పులతో. వర్షాలు పడటంతో కలుషి తమైన ఊట నీరు తాగటం వలన గిరి గ్రామాలు మంచన పడ్డారని అన్నారు. జల్ జీవన్ మిషన్ పథకం లో భాగంగా మంచినీరు. బోర్లు కొట్టి పైపులు వేసి రెండు సంవత్సరాలు అవుతున్న మోటర్లు పెట్టి బిగించక పోవడంతో మట్టి కూరుకు పోయి నీళ్లు రావడం లేదని, అన్నారు. త్వరలోనే జల్ జీవన్ మిషన్ అవినీతిపైన పోవటానికి సంసిద్ధ మవుతామని అన్నారు. సురక్షితమైన మంచినీరు అందించలేని ప్రభుత్వాలు ఓట్లు అడిగే నైతిక అర్హత కూడా లేదని అన్నారు.జ్వర బాధితులకు అండగా ఉండటంతో పాటు, గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసే వరకు సిపిఎం పార్టీ పోరాడుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## విశాఖపట్నం ఎం వి పి కాలనీ బుధవారం సిపిఐ ప్రెస్ నోట్

**- సుకుమారన్ మృతికి సిపిఐ ప్రగాఢ సంతాపం**



**విశాఖపట్నం, మే 21, మేజర్‌న్యూస్:** సిపిఐ నగర మాజీ కార్యవర్గ సభ్యుడు, ఇస్కఫ్ జాతీయ నాయకుడు, విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు మాజీ డైరెక్టర్ టి.ఎస్. సుకుమారన్ 76 మంగళవారం రాత్రి అనారోగ్యంతో విశాఖ ఎంవిపి కాలనీ స్వగృహంలో మరణించారు. ఈయనకు భార్య వినోలియా, ప్రవీణ్, ప్రదీప్ అను ఇద్దరు కుమారులు ఉన్నారు. సుకుమారన్ మృతదేహాన్ని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మరపిల్ల పైడిరాజు, జిల్లా కార్యదర్శి ఎస్ కె రెహమాన్, విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు సీహెచ్ రాఘవేంద్రరావ, అఖిల భారత ప్రోగ్రసివ్ ఫోరం అధ్యక్షులు ఆచార్య కె ఎస్ చలం, సిపిఐ, బి ఎస్ ఎన్ ఎల్, ఇస్కఫ్, విధసం నాయకులు కె సత్యనారాయణ, సి ఎన్ క్షేత్రపాల్, డి మార్కండేయులు, బి వెంకటరావు, ఎండి బేగం, సీహెచ్ కాసుబాబు పలువురు స్నేహితులు, శ్రేయోభిలాషులు నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా కేరళ నుండి విశాఖ వచ్చిన సుకుమారన్ పార్టీ పట్ల, సహకార ఉద్యమంపట్ల, ఇస్కఫ్ పట్ల నిబద్ధత, నిజాయితీతో పనిచేసి మన్ననలు పొందిన గొప్ప నాయకుడు అని కొనియాడి ప్రగాఢ సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

## నీటి సంఘాలతో కలిసి పనులను గుర్తించాలి

**: పలాస తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి**



**పలాస, వే 21, మేజర్‌న్యూస్:** నీటి సంఘాలతో కలిసి వంశధార,ఇరిగేషన్ కాలువలు,చెరువులను అభివృద్ధి చేసేందుకు పనులను గుర్తించాలని పలాస తహశీల్దార్ టి కళ్యాణ చక్రవర్తి,ఎంపిడిఒ వసంత కుమార్ అధికారులను ఆదేశించారు.పలాస మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, వంశధార అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ పథకం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ లో వంశధార కాలువలు, ఇరిగేషన్ చెరువుల్లో పేరుకు పోయిన చెత్తా చెదారంను తొలగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టేందుకు నిధులు పుష్కలంగా ఉన్నాయని చెప్పారు.ఉపాధి కూలీలతో చేయలేని పనులు ఉంటే యంత్రాలతో పనులు చేసేందుకు అవకాశం ఉందన్నారు. అందుకు సంబంధించిన పనులను త్వరితగతిన పరిశీలించి నివేదికను తమకు అందజేయాలన్నారు. ఇరిగేషన్, వంశధార కాలువల్లో ఎమైనా ఆక్రమణలు ఉంటే తమకు సమాచారం అందించాలన్నారు. ప్రతీ అధికారి పని తనంలో పోటీ పడాలన్నారు.ఎవరైనా పనులు గుర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండల్కర్ దృష్టికి తీసుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో పంచాయితీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బాధ్యత వహించాలని,పనులు జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో వ్యవసాయ శాఖ ఎఓ పోలారావు, ఇరిగేషన్ ఎఇ శ్రీనివాసరావు, వంశధార ఎఇ రాజశేఖర్, ఉద్యానవన శాఖ అధికారి శంకర్ దాస్, ఎన్ ఆర్ ఈ జి ఎస్ ఎపిఓ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలు గురించి సమాచారం ఇవ్వాలి

**: ఎంఈఓ ఎల్. వి ప్రతాప్**



**కోటబొమ్మాళి, మే 21, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా 0 నుండి 18 సంవత్సరాల వయసు గల ప్రత్యేక అవసరాల పిల్లల ఇంటింటి సర్వే మండలంలోని అన్ని గ్రామాలలో ఈ నెల 13 నుండి వచ్చే నెల 9 వ తేదీ వరకు నిర్వహిస్తునట్లు కోటబొమ్మాళి ఎంఈఓ ఎల్. వి ప్రతాప్ తెలిపారు.ఈ సర్వే లో భాగంగా బుధవారం దృష్టి లోపం గల విద్యార్థి ఎం. వినయ్ ని దుప్పలపాడు గ్రామం లో గుర్తించడం జరిగింది మరియు 11 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లల్ని గుర్తించడం జరిగింది. ఈ సర్వేలో 0-18 సంవత్సరాల లోపు వయసు గల ప్రత్యేక అవసరాలు పిల్లలు 21 రకాల వైకల్యాలను గుర్తిస్తామన్నారు. వారిని సమీప పాఠశాలలలో చేర్పించి వారికి ప్రభుత్వం ద్వారా అందే అన్ని సౌకర్యాలను పొందగలరని చెప్పారు. ప్రత్యేక అవసరాల పిల్లలు గురించి సమాచారం తెలిసినవారు ఎవరైనా సహిత విద్యా ఉపాధ్యాయులు దేవమణి 8500802108 శరత్ చంద్రిక 7995247472 ఫోన్ నెంబర్లకు సంప్రదించి సమాచారం ఇవ్వాలన్నారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ 1 సిహెచ్ గోవిందరావు, ఎంఈఓ 2 ఎల్ వి ప్రతాప్ కోరారు.

## నా పోర్టు పరిహారం ఏమైంది?

**– టీడీపీ కార్యకర్త ధర్మారావు ఆవేదన**



**సంతబొమ్మాలి, మే 21, మేజర్‌న్యూస్:** మూలపేట పోర్టుకు సంబంధించి రెండోసారి ఎకరాకి 12 లక్షల 50 వేలు చొప్పున ఇచ్చిన పరిహారం ఏమైందంటూ టిడిపి కార్యకర్త జీరు.ధర్మారావు ప్రశ్నిస్తున్నారు. బుధవారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. మూలపేట పోర్టు నిర్మాణానికి వ్యతిరేకించానని వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో భూములు ఇవ్వడానికి సంతకం కూడా చేయలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక టిడిపి నాయకుల ఒత్తిడి మేరకు చివరలో సంతకం చేశానని అన్నారు. నాకు ఎకరా 30 సెంట్లు భూమి ఉంటే 85 సెంట్లుకే 21 లక్ష 25 వేల రూపాయలు పరిహారం మొదటి విడతగా ఇచ్చారన్నారు. రెండో విడతగా 23 టిడిపి కుటుంబాలకు ఎకరాకి 12 లక్షల 50వేల పరిహారం ఇచ్చారు. నా పరిహారం ఏమైందని స్థానిక టిడిపి నాయకులకి అడిగితే నీ చెక్కు ఫలానా టిడిపి నాయకుడి దగ్గర ఉంది తీసుకొని చెప్పి వాళ్ళ ఇళ్ల చుట్టూ పలు దఫాలు తిప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతకీ నా చెక్కు ఇవ్వకపోవడంతో టెక్కలి ఆర్డిఓ, నౌపడ ఎస్సై కి బుధవారం కలిసి తన బాధను చెప్పిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం హయాంలో పోర్టుకు మన భూములు ఇవ్వద్దు మన భూముల్లో అందరం కలిసి వరినోట్ల వేద్దాం, ధర్నాలు చేద్దామని కుటుంబం దగ్గర 7000 రూపాయలు చొప్పున కలెక్షన్ చేశారని, ఆ డబ్బులు కూడా నేను ఇచ్చి వాడితోపాటు వరి నాట్లు వేశానని అన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత నన్ను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండో విడతగా వచ్చిన పరిహారంను జిల్లా కలెక్టర్ స్పందించి ఇప్పించాలని ధర్మారావు కోరుతున్నారు.

## సుకుమారన్ కళా సేవలు మరువరానివి

**కోటబొమ్మాళి, మే 21, మేజర్‌న్యూస్:** సమ సమాజ నిర్మాణానికై, స్నేహభావంతో ఇస్కఫ్ (భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం) జాతీయ కార్యదర్శి టి యస్ సుకుమారన్ చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు మరువరానివని సీనియర్ పాత్రికేయుడు, డబ్బింగ్ ఆర్టిస్ట్ కె. భాస్కరరావు బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఇస్కఫ్ పేరు వినగానే సుకుమారన్ గుర్తుకొస్తారని, సుకుమారన్‌ని చూడగానే ఇష్కఫ్ కార్యకలాపాలు కళ్ళ ముందు



కదలాడుతాయని ఆయన అభివర్ణించారు. ఇష్కఫ్ సంఘంతో ఇంతటి గొప్ప అనుబంధం ఉన్న నాయకుడు, స్నేహ శీలి, మృదు స్వభావి, సుకుమారన్ నేడు భువిని వీడి దివికేగిపోవడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన లేని లోటు పూడ్చ లేనిదని ఆయన చేపట్టిన సామాజిక కళా సేవలు ఇస్కప్ సభ్యుల హృదయాలలో చిరస్మరణీయులుగా మిగిలిపోతాయని అన్నారు. దేశ , విదేశాలలో స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించడం, సమాజాన్ని చైతన్య పరచడంతో పాటు విశ్వశాంతి ప్రధాన ఆశయంగా ఏర్పడ్డ ఈ అంతర్జాతీయ సంఘంలో సుకుమారన్ అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించి ప్రముఖుల మన్ననలు అందుకున్నారని ఆయన గొప్పతనాన్ని తెలియజేశారు. అటువంటి గొప్ప వ్యక్తితో అత్యంత సన్నిహితంగా మెలిగి తనతోపాటు పలు రాష్ట్ర, జాతీయ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొవడం మరపురాని గొప్ప అనుభూతులని అన్నారు. ఆయాసభల్లో పాటల ద్వారా రంజింపజేసి మన్ననలు అందుకున్న అలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాకలు తీరిన కమ్యూనిస్ట్ నాయకులు, సినీ కళాకారులు, కవులు, సీనియర్ పాత్రికేయులు ఇంకా ఎందరెందరో ప్రముఖులు ఉన్న ఈ సంఘంలో తను కూడా ఓ క్రియాశీలక సభ్యుడిగా గుర్తింపు పొందడానికి ముఖ్య కారకులు సుకుమారన్ గారేనని తనని కొనియాడారు.భవిష్యత్తులో ఇ స్కఫ్ సంఘం చేపట్టబోయే కార్యకలాపాలలో సుకుమారన్ ఆశయసిద్ధికై చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలియజేశారు.

## మావోయిస్టుల అగ్రనేత కేశవరావు మృతి



**కోటబొమ్మాళి, మే 21, మేజర్‌న్యూస్:** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో చోటు చేసుకున్న భారీ ఎన్‌కౌంటర్‌లో 28 మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. వీరిలో మండలం జీయన్నపేట గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు(67) మృతి చెందినట్లు తెలుస్తోంది. బసవరాజు ఉన్నారన్న సమాచారంతోనే మాఢ్ ప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టిముట్టి మావోయిస్టులు, భద్రతా బలగాలకు ఎదురుకాల్పుల్లో కేశవరావు మృతిచెందాడని సమాచారం. కేశవరావు 1955లో స్వగ్రామం జీయన్నపేటలో నంబాళ వాసుదేవరావు, వరలక్ష్మిలకు జన్మించారు. 1 నుంచి 5వతరగతి వరకు స్వగ్రామంలో గల ప్రాథమిక పాఠశాల, 6 నుంచి 10వరకు నౌపడలోగల జిల్లా పరిషత్ పాఠశాల, ఇంటర్‌మీడియట్ టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్నాడు. తరువాత టెక్కలి ప్రభుత్వ డిగ్రి కళాశాలలో ప్రథమ చదువుతూ అనంతరం వరంగల్లులోని ఆర్ఈసీ ఇంజనేరింగ్ కళాశాలలో బి టెక్ చేశారు. ఎంటెక్ చదువుతూ 1984లో పిపుల్‌వార్ సిద్దాంతాలకు ప్రభావితం అయ్యాడు. పెళ్లి చేసుకోకుండా ఆజన్మ బ్రహ్మచారిగా ఉన్న కేశవరావు కుటుంబీకులెవరూ ప్రస్తుతం ఆ గ్రామంలో లేరు. తల్లిదండ్రులు మరణించగా, సోదరుడు ఢిల్లేశ్వరరావు ఉద్యోగ రిత్యా వేరే ప్రాంతాల్లో ఉన్నారు. నక్సలిజంలోకి వెళ్లిన తర్వాత కేశవరావు స్వగ్రామానికి ఒక్కసారి కూడా రాలేదంటున్నారు. ఆయన మరణవార్త తెలియగానే గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## జీవవైవిధ్య రక్షక్' అవార్డు కు ఎంపికైన గిరిజన వికాస్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి



**చింతపల్లి, మే 21, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రదానం చేసే 'జీవ వైవిధ్య రక్షక్' అవార్డుకు గిరిజన వికాస్ స్వచ్ఛంద సంస్థ (జి వి ఎస్ ఎస్) కార్యదర్శి నెల్లూరి వెంకట సత్యనారాయణను ఎంపిక చేసింది. ఈ అవార్డు ఆయన అల్లూరి జిల్లా మన్య ప్రాంతంలో జీవవైవిధ్య పరిరక్షణ కోసం చేసిన విశేష కృషికి గుర్తింపుగా లభించింది. ఈ నెల 22 న విజయవాడ లో జరగనున్న ప్రపంచ జీవవైవిధ్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించ నున్నారు. గిరిజన వికాస్ స్వచ్ఛంద సంస్థ వ్యవ స్థాపకులైన ఎన్.వి సత్య నారాయణ గత 20 సంవత్సరాలుగా చింతపల్లి, గూడెం కొత్త వీధి, కొయ్యూరు మండలాల గ్రామాల్లో జీవ వైవిధ్య పరిరక్షణ, గిరిజనుల జీవనోపాధి సంక్షేమం, అభి వృద్ధి కార్యక్రమాలను సమన్వ యం చేస్తూ విశేషంగా కృషి చేస్తున్నారు. గిరిజన రైతులను సహజ వ్యవ సాయం, సేంద్రీ య పద్ధతులు అనుసరిం చేందుకు శిక్షణలు, ఆర్థిక సహాయం, వివిధ రకాల ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా జీవవైవిధ్య పరి రక్షణకు కృషి చేశారు.అలాగే నాబార్డు మాతోట పథకం ద్వారా వంద లాది ఎకరాల్లో మామిడి, లిచ్చీ, సపోటా తోటల పెంప కానికి విశేష కృషి చేశారు. అంతర పంటల ద్వారా జీవ పరిసర సమ తుల్యత సాధన కు కృషి చేశా రు ఉపాధి హామీ, అటవీ శాఖ పథ కాల సాయం తో నీరు,నేల పరిరక్షణ కు పాటు పడ్డారు. జీవవైవిధ్య పరి రక్షణలో భాగంగా ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన పిల్లల కోసం వ్యాసరచన లు,డిబేట్లు, ఆడియో విజువల్ – ప్రదర్శనలు నిర్వహించారు. అదే క్రమంలో బ్రిడ్జ్ కోర్స్ సెంటర్స్ ఏర్పాటు చేశారు. మాతోట ఆంధ్ర కాశ్మీర్, మాన్యతోరణ వంటి గిరిజన రైతు ఉత్పత్తి దారుల సంఘాలను ఏర్పాటు చేసి, వారికి సేంద్రీయ పద్ధతు ల్లో వ్యవసాయం చేసేందుకు మార్గదర్శనం అందించడం ద్వారా మంచి ఫలితాలు సాధించేందుకు సహకరిం చారు. గిరిజన సహకార సంస్థకు కాఫీ సర ఫరా విషయంలో వేలాది ఎక రాల్లో సేంద్రియ ధ్రువీ కరణ చేపడు తూ జిసిసి కాఫీకి విశిష్టమైన బ్రాండింగ్‌ను కల్పించారు. ఆంధ్రప్రదేశ్ బయో డైవర్సి టీ బోర్డు తనను 'జీవవైవిధ్య రక్షక్' అవార్డుకు ఎంపిక చేయడంపై గిరిజన వికాస్ సంస్థ కార్యదర్శి సత్య నారాయణ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఈ గుర్తింపు తమ సంస్థ పరిధిలో గిరిజనుల జీవనోపాదులు జీవవైవిధ్య రక్షణ కోసం పాటు పడుతున్న ప్రతి ఒక్కరికి లభించిన గౌరవంగా భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. అలాగే తమ సంస్థ లక్ష్యాలను ముందుకు తీసు కెళ్లడంలో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ గౌరవం చెందుతుందని ఈ సందర్భంగా ఆయన. పేర్కొన్నారు.

## రహదారి నిర్మాణానికి చర్యలు

: విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీ



**విశాఖపట్నం, మే 21, మేజర్‌న్యూస్:** నగరంలోని 38వ వార్డు పంజా జంక్షన్, ఎంబర్ మన్నారు వెంకటేశ్వర స్వామి దేవస్థానం రహదారుల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అధికారులు ఆదేశించారు. 38 వార్డులో బుధవారం పర్యటించిన ఎమ్మెల్యే స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా వార్డులోని పలు సమస్యలను తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షుడు గోడి నరసింహచారి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా పంజా జంక్షన్ నుంచి ఫిషింగ్ హార్బర్ కు వెళ్లే రహదారితోపాటు, ప్రముఖ పురాతన ఆలయమైన ఎంబర్ మన్నారు వెంకటేశ్వర స్వామి దేవస్థాన రహదారి మరమత్తులు గుర్రై దయనీయంగా ఉందని గోడి నరసింహచారి ఎమ్మెల్యే కు వివరించారు. దీనిపై స్పందించిన ఆయన అధికారులతో కలిసి ఆయా రహదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వెంటనే రహదారుల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు వంశీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

- కొబ్బరినూనె సబ్బులు పంపిణీ



**ఆరిలోవ, మే 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు పరిధిలో అన్న క్యాంటీన్ సమీపంలో గల వార్డు కార్యాలయంలో విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ వార్డులో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు కొబ్బరి నూనె, సబ్బులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం శ్రమించే పారిశుధ్య కార్మికులు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని, విధులు నిర్వహించే సమయంలో జాగ్రత్త పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పోత్రకొండ ధర్మారావు, వార్డు కార్యదర్శి వై.సురేష్ మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 11కేవీ పాలిటెక్నిక్ ఫీడర్ మరమత్తులు నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం

**భీమునిపట్నం, మే 22, మేజర్‌న్యూస్:** పోలాకి .శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం , వారి సూచనల మేరకు గురువారం నాడు ఉదయం 09.00 నుండి మధ్యాహ్నం 14:00 గంటల వరకు 33/11 భీమిలి సబ్ స్టేషన్ మైంటెనెన్స్ పనులు నిమిత్తం మరియు 11 కేవీ పాలిటెక్నిక్ ఫీడెట్ బైఫర్కేషన్ నిమిత్తం భీమిలి, నేరెళ్లవలస, జ్.వి. అగ్రహారం, కొత్తవలస, నిడిగట్టు, కుమ్మరిపాలెం, తోటవీధి, అప్పికొండ వీధి, జగనన్న కాలనీ, బ్యాంక్ కాలనీ, స్మిత్ స్ట్రీట్, రేఖవానిపాలెం, మూలకుద్దు, రాయపాలెం, మహాలక్ష్మిపురం, తదితర ప్రాంతాలకు విద్యుత్ నిలుపుదల చేయబడునని ఎ. ఈ. తెలిపారు. ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

## పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన



**అక్కయ్యపాలెం, మే 21, మేజర్‌న్యూస్:** విశాఖ నగర అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ 5వ జోన్ పరిధిలోని 50, 51 వార్డులలో పలు అభివృద్ధి పనులకు ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు, ఆయా వార్డుల కార్పొరేటర్లు వావిలిపల్లి ప్రసాదు, రెయ్యి వెంకటరమణ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా 50వ వార్డు పరిధిలోని మురళి నగర్ వాకర్స్ పార్క్ అభివృద్ధి పనులకు, మాధవధార సాయిరాం నగర్ కొండం ప్రాంతాలలో జీవీఎంసీ నిధుల నుండి సుమారు రూ . 58.90 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. అలాగే 51 వ వార్డు భీమ్ నగర్ లో జీవీఎంసీ నిధుల నుండి సుమారు రూ . 16.20 లక్షల అంచనా వ్యయంతో సామాజిక భవన నిర్మాణానికి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. వార్డులలో ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గం పనిచేస్తుందని ప్రజలకు సంక్షేమం తో పాటు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం చేపడతామని, ఉత్తర నియోజకవర్గం లోని ప్రతి వార్డుపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని శాసన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, ఉప కార్య నిర్వాహక ఇంజనీరు భరణి, సహాయక ఇంజనీర్లు సతీష్, రత్నాకర్, పలువురు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు: ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, మే 21, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల గురించి మున్సిపల్ మంత్రి పి. నారాయణ వి.ఎం.ఆర్.డి.ఎ.లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడారు. సింహాచలం బి.ఆర్.టి.ఎస్. రోడ్డు విస్తరణలో ఇళ్లు, స్థలాలను కోల్పోయిన వారికిచ్చిన టీడీఆర్ లకు ఆన్ లైన్ పోర్టల్ లో సేల్ ఆప్షన్ ఇవ్వాలన్నారు. బీచ్ రోడ్డు నుంచి నేషనల్ హైవే మధ్య కనెక్టివిటీ రోడ్లు.. భోగాపురం ఎయిర్ పోర్టు వచ్చే ఏడాది జూన్ నుంచి అందుబాటులోకి రానున్న నేపథ్యంలో ఫ్లయ్ ఓవర్లను యుద్ధప్రాతిపదికన నిర్మించాలని సూచించారు. బీచ్ ను జోన్లుగా విభజించాలని, వాటర్ స్పోర్ట్స్ వంటి క్రీడలను అందుబాటులోకి తీసుకు రావాలని చెప్పారు. అభివృద్ధి పనులకు సంబంధించి ఎమ్మెల్యేలతో అధికారులు చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని, సమాచార లోపాన్ని సరిదిద్దుకోవాలని అన్నారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కూడా ఈ విషయంలో ఏకీభవించారు. రాజకీయ ప్రయోజనాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఎం.ఐ.జి. ఇళ్ల కోసం కేటాయించిన భూములు 22 ఏ లోనే ఉండడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అనంతరం ఆయన నివాసంలో మున్సిపల్ మంత్రి పి. నారాయణతో జరిగిన సమావేశంలో భీమిలిలోని ప్రధానమైన నరసింహస్వామి రోడ్డు, మెయిన్ రోడ్డు, బీచ్ రోడ్ల విస్తరణను త్వరితగతిన చేపట్టాలని పేర్కొన్నారు. భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేసే ప్రతిపాదన గురించి మాట్లాడారు.

## బి.ఎన్.ఆర్ ఫౌండేషన్ లో ముగిసిన వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ సమంర్ క్యాంపు



**విశాఖపట్నం, మే 21, మేజర్‌న్యూస్:** బి.ఎన్.ఆర్ భవనంలో గత 20 రోజులుగా జరుగుతున్న సమ్మర్ క్యాంప్ ను ఈ రోజుతో ముగించడం జరిగినది. ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క స్కిల్స్ ని ప్రదర్శించడమే కాకుండా అనేక విషయాలు మీద అవగాహన కల్పించుకోవడానికి ఈ సమ్మర్ క్యాంపు ఉపయోగపడింది అని పిల్లలు వారి తల్లిదండ్రులు కూడా చెప్పడం జరిగింది. ప్రధానంగా పిల్లలకు పూర్వకాలపు ఆటలు, మెమరీ గేమ్స్ ,కరాటే, డ్రాయింగ్, చెస్, పాటలు ,పద్యాలు ,కథలు, వీటితో పాటుగా నైతిక విలువల గురించి, క్రమశిక్షణగా ఎలా ఉండాలో కూడా తెలియజేయడం జరిగినది. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రిటైర్డ్ డిఎస్పీ గారైన రామ్ నాయుడు గారు హాజరై ఈ సమ్మర్ క్యాంపులో శిక్షణ ఇచ్చిన టీచర్స్ కు సన్మానం చేయడం జరిగినది. ఈ సమ్మర్ క్యాంపులో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం కూడా చేయడం జరిగినది. అంతేగాకుండా ముగింపు సమావేశంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు అందరకు బిస్కెట్స్, పెన్నలు పంపిణీ చేయడం జరిగినది. ముఖ్యఅతిథి మాట్లాడుతూ బి.ఎన్.ఆర్ భవనంలో ఇన్ని రోజులపాటు ఎంతో ఓపికగా పిల్లలను చెడు అలవాటులకు గురి కాకుండా ప్రధానంగా సెల్ఫోన్ కు బానిస కాకుండా ఇన్ని అంశాల మీద మీరు చేస్తున్న కృషి అమోఘమైందని ప్రశంసించడం జరిగినది. ఈ కార్యక్రమానికి బిఎన్ఆర్ ఫౌండేషన్ ట్రస్టీలు బుజ్జి, ఎస్.అప్పలరాజు, పెంటకోట రామారావు, ఐద్వా సీనియర్ నాయకులు ఎం. సుజాత గారు, మోహన్ రావు, శేషగిరి గారు,జన విజ్ఞాన వేదిక, కృపావతి, లక్ష్మన్ రావు గారు, వి.సి.సి కోఆర్డినేటరు పి.సతీష్, కృపావతి మొదలైన వారి ఆధ్వర్యంలో, సహకారంతో విజయవంతంగా జరిగింది.

## విశాఖ లో అయోధ్య రామ మందిరం నమూనా

– నేటి నుంచి సందర్శనకు అనుమతి



**విశాఖపట్నం, మే 21, మేజర్‌న్యూస్:** విశాఖ గరుడ అయోధ్య రామ మందిరం నమూనా ప్రదర్శనను ఏర్పాటు చేశారు. విశాఖ బీచ్ ప్రాంతంలో అనుమోల్ విల్లా ఈ అద్భుత దృశ్య నమూనా సిద్దం చేశారు.300 మంది కళాకారులు , 90 మీటర్లు ఎత్తు తో ఈ అయోధ్య రామ మందిరాన్ని నిర్మించారు. ఎక్కడ ఇనుము సిమెంట్ వాడకుండా ..ఈ నిర్మాణం చేసినట్టు నిర్వహణ సారధి దుర్గా ప్రసాద్ చెప్తునారు. అయోధ్య లో ఆలయం ఏ రకంగా ఉంటుందో అదే రీతిలో ..ద్వారాలు, గోపురాలతో నిర్మించారు. చక్కటి విద్యుత్ దీపాలు వెలుగులో మరింత శోభమయంగా అయోధ్య మందిరం అలరిస్తోంది. ఈ నెల 22 ఉదయం 8:30 నిముషాలకు లాంఛనంగా ఈ అయోధ్య ఆలయ నమూనా ప్రారంభిస్తునట్టు నిర్వాహకులు దుర్గా ప్రసాద్ ప్రకటించారు. మహా కుంభ మేళా లో మొదలు పెట్టిన ఈ ప్రదర్శన విశాఖ లో రెండో ప్రదర్శనగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు..

# మరలా తప్పని రేషన్ తిప్పలు?

## – ఏజెన్సీ గ్రామాలలో మొబైల్ వాహనాల ద్వారానే రేషన్ సరఫరా కొనసాగించాలి

## : అరకు మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి



**కొయ్యూరు, మే 21, మేజర్‌న్యూస్:** ఏజెన్సీ గ్రామాల్లో మొబైల్ వాహనాల ద్వారా గ్రామాల్లో రేషన్ సరఫరా నిలిపివేస్తే గిరిజనులు రేషన్ బియ్యం కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఈ నిర్ణయంపై ప్రభుత్వం పునరాలోచించుకోవాలని అరకు మాజీ పార్లమెంటు సభ్యురాలు గొడ్డేటి మాధవి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం విలేకరులకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అరకు పార్లమెంట్ పరిధిలో రేషన్ డెలివరీ వాహనాలు తీసేస్తే అనేక ఇబ్బందులు గిరిజనులకు ఎదురవుతాయన్నారు. ఏజెన్సీ గ్రామల్లో మొబైల్ వాహనాల ద్వారానే రేషన్ సరఫరా కొనసాగించాలన్నారు. ఏపీలో రేషన్ దుకాణాల ద్వారానే రేషన్ సరఫరా చేస్తామని, రేషన్ డెలివరీ వాహనాలను రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించడంతో గిరిజనులలో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రేషన్ పంపిణీకి 221 మొబైల్ వాహనాలు ద్వారా 671 డిపోల నుండి 2 లక్షల 90,892 కార్డుదారులకు నెలకు లక్ష 40 వేల టన్నుల రేషన్ బియ్యం అందిస్తుందని, ఒక వాహనానికి ఇద్దరు చొప్పున జిల్లా మొత్తంగా 442 మంది ఉపాధి పొందుతున్నారు. ఈ పద్ధతి రద్దు చేస్తే వారందరూ ఉపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో గిరిజన ప్రాంతంలో ప్రతి రేషన్ కార్డు దారుడు 10 నుండి 15 కిలోమీటర్లు నడిచి బియ్యం తెచ్చుకోవలసిన పరిస్థితి తిరిగి ఏర్పడుతుందని, గిరిజనులకు ఇబ్బంది కలిగించే ఈ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం పున: సమీక్షించి యధావిధిగా గిరిజన ప్రాంతాల్లో మొబైల్ వాహనాల ద్వారా సరఫరా చేయాలని మాజీ ఎంపీ ప్రభుత్వాన్ని కోరారు.

# రైతులకు సాగునీరు అందించేందుకు అధికారులు పనులు చేయించాలి: ఎమ్మెల్యే గుణతాల



**అనకాపల్లి ప్రతినిధి, మే 21, మేజర్‌న్యూస్:** రైతులకు సాగునీరు అందించేందుకు ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టాలని మాజీమంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. నియోజకవర్గం లో సాగునీటి కాలువల అభివృద్ధిపై ఇరిగేషన్ డి ఈ స్వామినాయుడు, ఎన్ ఆర్ జి ఎస్ క్లస్టర్ ఇంచార్జ్ కుమార్, అనకాపల్లి, కసింకోట ఏపిఓ లు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో రైతుల వ్యవసాయానికి సాగునీరు అందించడానికి గ్రామాలలో సాగునీటి సంఘాలకు కేటాయించిన నిధులు వినియోగంలో రెండు డిపార్ట్మెంట్లు సమన్వయంతో పని చేస్తే రైతులకు సాగునీరు అందించడం సులభం అవుతుందని అన్నారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్ ద్వారా గ్రామాలలో పంట కాలవుల పూడికితీత, మట్టి పని చేయడం ఎంతో ఉపయోగపడుతుంది అనీ అన్నారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు గ్రామాలలో ఉన్న సాగునీటి సంఘాల కాలువలలో ఆక్రమణలకు గురికాకుండా మార్కింగ్ చేయాలని ఆదేశించారు ఈ వర్షాకాలం ముందే రెండు డిపార్ట్మెంట్లో సమన్వయంతో పనిచేసి రైతులకు సాగునీరు అందించే విధంగా పనిచేయాలని ఆదేశించారు. రైతుల, సాగునీటి సంఘాల సమస్యల విషయంలో నిర్లక్ష్యం వహించ వద్దు వారిని ఆదేశించారు.

# క్లస్టర్ విధానాన్ని మార్పు చేయాలి

## – తాసిల్దార్ శ్యామ్ ప్రసాద్ కు వీఆర్వోలు వినతి



**ఆనందపురం, మే 21, మేజర్‌న్యూస్:** క్లస్టర్ అనే నూతన విధానాన్ని జీవో నెంబర్ 4 విడుదల చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న మా గ్రామ రెవెన్యూ అధికారులను క్లస్టర్ విదానంలో రేషనైలేజేషన్ పేరుతో గ్రామ వార్డు సచివాలయాల సెక్రటరీ ఈనెల 18వ వ తేదీన జీవో నెంబర్ 4 విడుదల చేస్తూ కొన్ని ఉత్తర్వులు జారీ చేశారు. దానిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రస్తుతం పనిచేస్తున్న గ్రామ, వార్డు, సచివాలయాలను జనాభా ప్రాతిపదికన క్లస్టర్ విధానం తీసుకొచ్చి రెండు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్ నిర్ణయిస్తూ, ఒక సచివాలయానికి ఒక విఆర్ ను, మరొక సచివాలయానికి సర్వేయర్ ను కేటాయిస్తూ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఈ క్లస్టర్ విధానం వల్ల సుమారు 7500 మంది మా గ్రామ రెవెన్యూ అధికారులను మిగులు సిబ్బందిగా చూపించి ఏ సచివాలయంలోను చూపించనందున మిగులు సిబ్బందిగా ఉన్న మా గ్రామ రెవెన్యూ అధికారులను ఏ శాఖలో సర్దుబాటు చేస్తారో, ఏ ప్రాతిపదికన మమ్మల్ని మేము పనిచేస్తున్న సచివాలయంలో చూపించకుండా సర్వేయర్ లను చూపించడానికి కారణం ఏమిటో కూడా చెప్పకుండా నిర్ణయం తీసుకోవడం వల్ల అందరూ ఆందోళన చెందుతున్నామని.

మొదటి నుండి ఈ రేషనైలేజేషన్ ప్రక్రియలో క్లస్టర్ విధానంలో జరుగుతున్న లోపాలను మండల స్థాయి నుండి, డివిజన్ స్థాయి నుండి, జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకూ ఉన్న మన రెవిన్యూ ఉన్నతాధికారులు దృష్టికి ఇదివరకేతీసుకెళ్లడం జరిగిందనీ ,అలాగే గౌరవ రెవిన్యూ మంత్రివర్యులు, గ్రామ/ వార్డు, సచివాలయాల చీఫ్ సెక్రటరీ దృష్టికి, రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీవారి, గ్రామ వార్డు సచివాలయాల ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

ఎవరూ కూడా మీ గ్రామ రెవెన్యూ అధికారులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని చెప్పడం జరిగింది. కానీ మండల స్థాయిలో హసిల్దార్లకు, రెవిన్యూ డిపార్ట్మెంట్ కు సంబంధం లేకుండా గ్రామ వార్డు సచివాలయాల ఉన్నతాధికారుల ఆదేశాలతో మండల , అర్బన్ లో మున్సిపల్ కమిషనర్లు చేసిన ఈ క్లస్టర్ విధానంలో అనేక లోపాలు ఉన్నాయని అన్ని స్థాయిలో ఉన్న అధికారులు అందచేసాము.ప్రస్తుతం ఈ క్లస్టర్ విధానం వల్ల రెండు సచివాలయలను కలిపి ఒక విఆర్ ఓ ను, రెవిన్యూ గ్రామం భూ విస్తీర్ణం ప్రాతిపదికన కాకుండా చేసిన ఈ క్లస్టర్ విధానం వల్ల 2 సచివాలయాలను కలిపి ఒక విఆర్ ఓ ను నియమించడం వల్ల ఒక ప్రక్కన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీ–సర్వే, పి.ఓ.యల్.ఆర్ రెవెన్యూ సదస్సులు గ్రామ సభలు పి.జి.ఆర్.యస్ ఇతర రోజువారీ రెవెన్యూ విధులు చేస్తూ ఒక సచివాలయానికి పని చేస్తూ అనోరోగ్యాలతో ఇబ్బంది పడుతూ ఉంటే, క్లస్టర్ విదానంలో రెండు సచివాలయాలకు ఒక వి.ఆర్.ఓ ను నియమిస్తే ప్రస్తుత పరిస్థితుల్లో తీవ్ర ఒత్తిడితో అనారోగ్యాలు పాలై గుండెపోటులతో మరణాలు సంభవించే అవకాశాలు ఎక్కువ అవుతానీ, వెంటనే జీవో నెంబర్ 4 పై ప్రభుత్వం పునరాలోచించాలని, ఒక సచివాలయానికి ఒక విఆర్ ఉండేలాగా నిర్ణయం తీసుకోవాలని, లేనియెడల 2019 ముందు వరకు ఉన్న రెవిన్యూ క్లస్టర్ విధానంలో ఒక రెవిన్యూ విలేజ్ కి ఒక విఆ0 ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, మన రెవిన్యూ ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి మీ ద్వారా వెంటనే తెలియజేసి, గత ప్రభుత్వం 2019 వ సంవత్సరంలో తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ లో, రెవిన్యూకు సంబంధం లేని, మన రెవెన్యూ కు సంబంధించిన మా గ్రామ రెవెన్యూ అధికారులను గ్రామ వార్డు సచివాలయాల జీవో నెంబర్ 4 నుండి మినహాయించేలాగా చర్యలు తీసుకునేలాగా ప్రభుత్వానికి మీ ద్వారా వెంటనే నివేదిక ద్వారా తెలియజేయాలని బుధవారం ఆనందపురం మండలం తాసిల్దార్ శ్యాం ప్రసాద్ కు వీఆర్వోలు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి. దేవరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కే అప్పారావు, జిల్లా ట్రెజరర్ వరలక్ష్మి, మండల అధ్యక్షులు నరసింహులు, మండల గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారామ శాస్త్రి 70 వ జయంతి మహోత్సవం



**అనకాపల్లి ప్రతినిధి, మే 21, మేజర్‌న్యూస్:** స్థానిక సత్యాస్ లక్ష్మి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో మాజీమంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో సిరివెన్నెల సీతారామ శాస్త్రి 70 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులు గా ప్రముఖ సినీ గేయ రచయిత, సరస్వతి పుత్ర రామజోగయ్య శాస్త్రి , రచనా రాజహంస ఎర్రప్రగఢ రామకృష్ణ , యర్రంశెట్టి సత్యారావు మాస్టర్, సీతారామ శాస్త్రి సోదరులు శ్రీరామశాస్త్రి , వేంకట శాస్త్రి సీతారామ శాస్త్రి సతీమణి పద్మావతి హాజరు అయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభించారు. తదుపరి గాయకులు సీతారామ శాస్త్రి రచనలు అందించిన పాటలు పాడారు, పౌర్ణమి చిత్రంలో భారత వేదమునా పాటకు డాన్స్ మాస్టర్ సురేష్ సారద్యం నాట్యప్రదర్శన జరిగిన తర్వాత వేంకట శాస్త్రి అధ్యక్షతన సమావేశం ప్రారంభం అయ్యి చాలా అట్టాసంగా సాగింది. సభలో సభ్యులు, ప్రేక్షకులు అందరు దాదాపుగా 4 గంటల పాటు అలాగే ఉండిపోయారు .వక్తలు మాట్లాడుతూ సీతారామ శాస్త్రి ప్రస్థానం, ప్రయాణం,సాధించిన విజయలు, తెలుగు సాహిత్యం పై ఆయనకు ఉన్న మక్కువ కోసం వివరిస్తూ అయన జయంతి మహోత్సవన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన కొణతాల రామకృష్ణ ఔన్నాత్యాన్ని, ఆలోచనలని కీర్తిస్తూ ప్రసంగాలు చేశారు., రచనా రాజహంస ఎర్రప్రగఢ రామకృష్ణ మాట్లాడుతూ రామకృష్ణ ని ఉద్దేశిస్తూ శ్వేత కపోతం అని అన్నారు నేటి రాజకీయ పరిస్థితులలో ఒక మాట ఎవరిపైన తులకుండా, ఒక మచ్చ లేకుండా, చిన్నపాటి సంయమనం కోల్పోకుండా రాజకీయాలలో అత్యంత విలువలతో జీవించడం చాలా కష్టం అని అలాంటి వ్యక్తి కొణతాల రామకృష్ణ అని అన్నారు. రామజోగయ్య శాస్త్రి కూడా చాలా అద్భుతమైన ప్రసంగం అందించారు. కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా శ్రీరామశాస్త్రి రచించిన మనిషికి మారమ్మత్తు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు, కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ సీతారామ శాస్త్రి గొప్ప రచయిత ఏ కాకుండా గొప్ప దేశ భక్తి కలవారు అని అయన రచనలు ద్వారా వచ్చిన పాటలు, సాహిత్యం సమాజాన్ని తట్టి లేపే విధంగా ఉంటాయి అని అలాంటి వ్యక్తి అనకాపల్లి లో పుట్టడం ఈ ప్రాంత వాసి కావడం అయన ఘనత ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించడం అనకాపల్లి ప్రజలు అందరికి గర్వకారణం అని అన్నారు, సిరివెన్నెల కళాపీఠం ఏర్పాటు చేసి వచ్చే ఏడాది నాటికీ " తానా " సభ్యులతో సంయుక్తంగా అనకాపల్లిలో సీతారామ శాస్త్రి విగ్రహ ఏర్పాటు కూడా చేస్తాం అని ప్రకటించారు ఈ ప్రకటన మొత్తం సభలో అందరికి ఒక తెలియని అనుభూతి ఇచ్చింది తదుపరి రామజోగయ్య శాస్త్రి కి సిరివెన్నెల సీతారామ శాస్త్రి స్మారక పురస్కారం అందించి సత్కరించారు, వచ్చిన అతిధులు అందరికి సీతారామ శాస్త్రి జ్ఞాపికలు అందచేశారు.

# పదోన్నతి పొందిన సిబ్బందికి ఆర్డర్లు అందజేత



**విశాఖపట్నం, మే 21, మేజర్‌న్యూస్:** సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తూ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రాత బాగ్చి విశాఖ కమిషనరేట్ నందు కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. పదోన్నతి పొందిన సిబ్బందిని సత్కరించి, పదోన్నతి ర్యాంకులతో పాటుగా పోస్టింగ్ ఆర్డర్లు అందజేస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం నగర పోలీసు కమిషనరేట్ కు చెందిన 8 మంది సిబ్బందికి పదోన్నతుల ఆర్డర్లు అందించారు. నలుగురు హెడ్ కానిస్టేబుళ్ళు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లుగా , ముగ్గురు కానిస్టేబుళ్ళు, హెడ్ కానిస్టేబుళ్ళుగా , ఒక ఆర్మ్‌డ్ కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన సదరు సిబ్బందిని వారి కుటుంబ సభ్యులతో పాటుగా నగర పోలీసు సమావేశమందిరం (టెంపుల్ ఆఫ్ లెర్నింగ్) కు ఆహ్వానించి , నూతన పదోన్నతి సంబంధించిన ర్యాంకులను, పోస్టింగ్ ఆర్డర్లను ఇతర ఉన్నతాధికారులతో కలిసి స్వయముగా అందజేశారు.

## పొంగూరు నారాయణ కి జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ వినతి



**విశాఖపట్నం, మే 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ కమీషనర్ ను వెంటనే నియమించాలి-వైసీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన వందల కోట్ల అక్రమ టిడిఆర్ లు రద్దు చెయ్యాలి నాలుగు నెలలుగా ఖాళీగా ఉన్న జీవీఎంసీ లో మున్సిపల్ కమిషనర్ పదవిని త్వరగా నియమించాలి. జీవీఎంసీ ఆంధ్ర రాష్ట్రంలో అతిపెద్ద కార్పొరేషన్ అని మరియు కార్యనిర్వాహక అధికారిగా జీవీఎంసీ కమిషనర్...వివిధ విధులకు హాజరు కావాల్సివుంది... మరియు మున్సిపల్ కార్పొరేషన్ చట్టం ప్రకారం చట్టబద్ధమైన మరియు చట్టబద్ధం కాని బహుళ విధులను నిర్వహించాల్సివుంది...

రోజువారీ పరిపాలనను నిర్వహించడం మరియు రోజువారీ పారిశుధ్యం, పౌర సౌకర్యాల పనులు మరియు ప్రధాన ప్రాజెక్టు పనులను పర్యవేక్షించాలసివుంది...విశాఖపట్నం చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా కొత్త సంకీర్ణ ప్రభుత్వం రెగ్యులర్ కమిషనర్ నియామకం లేకుండా ఇంత పెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌ను ఎలా నడుపుతుందో అని విశాఖ ప్రజలు భావిస్తున్నారు...


ప్రభుత్వంలో మార్పు జరిగినప్పటికీ రాష్ట్ర పరిపాలనలో ఎటువంటి మార్పు లేదని కూడా వారు భావిస్తున్నారు...కార్పొరేషన్‌లో ఎన్నికైన కౌన్సిల్ సభ్యులు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ కమిషనర్‌ను నియమించకపోవడం ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులందరినీ అగౌరవపరిచినట్లుగా వుంది..

అంతేకాకుండా కమిషనర్ పదవిని ఎక్కువ కాలం ఖాళీగా ఉంచడం సముచితం కాదు మరియు అలాంటి చర్య ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీస్తుంది...మధుర్వాడ బక్కన్నపాలెం రోడ్ లో రెవెల్లపాలెం సర్వే నెం:2పి లో గత వైసీపీ ప్రభుత్వం లో మంజూరు చేసిన రెండు వందల ఎనిమిది కోట్ల అక్రమ టిడిఆర్ ని రద్దు చెయ్యాలి.

## అప్పన్న ప్రధానార్చకుడు మృతి

### - రమణాచార్యులకు ఘనంగా నివాళులు

**విశాఖపట్నం, మే 21, మేజర్‌న్యూస్:** శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి వారి దేవాలయ ప్రధానార్చకుడు (2) ఇరగవరపు రమణాచార్యులు (58) గుండె పోటుతో మరణించారు. రెండు రోజుల కిందట ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున మృతిచెందారు. సుమారు మూడున్నర దశాబ్దాల పాటు సింహాచలలేశుని పూజాది కైంకర్యాలలో విశేష సేవలందించిన రమణాచార్యులు అకాల మరణం పట్ల సింహాచలం దేవస్థానం ఉద్యోగులతో పాటు గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. 98 వార్డు పద్మావతి నగర్ లో నివాసముంటున్న రమణాచార్యుల ఇంటికి వెళ్ళి ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సింహాద్రినాథుడు కుటుంబ సభ్యులకు ధైర్యాన్నివ్వాలని పలువురు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.



# అరకులోయ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎల్బీ వెంకటేశ్వరరావు

## - వరుసగా ఐదోసారి ఏకగ్రీవ ఎన్నిక



(నూతన అధ్యక్షుడికి సన్మానిస్తున్న ప్రెస్ క్లబ్ సభ్యులు)

**అరకులోయ, మే 21, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) అరకులోయ ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎట్టకేలకు బుధవారం ఏర్పాటయింది. విశాఖపట్నం ఉమ్మడి జిల్లా ఏపీయూడబ్ల్యూజే రూరల్ మాజీ అధ్యక్షుడు సి.హెచ్. బి.ఎల్.స్వామి,అల్లూరి సీతారామరాజు జిల్లా ఏపీయూడబ్ల్యూజే నాయకులు బి.నాగరాజు,కె. ప్రభుదాస్,పి.సత్యనారాయణ,జె.శ్రీనివాస్,జి.రాజేష్,కొండ, నర్సీపట్నం ఎలక్ట్రానిక్ మీడియా నేత విజయ్ నీలాద్రి సమక్షంలో నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి.స్థానిక అక్షయ్ ఇన్ ప్రైవేట్ హోటల్లో ఏపీయూడబ్ల్యూజే నాయకుల నేతృత్వంలో అరకులోయ ప్రెస్ క్లబ్ పరిధిలోకి వచ్చే అనంతగిరి,అరకులోయ, డుంబ్రిగుడ మండలాలకు చెందిన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు ప్రత్యేకంగా సమావేశమై పలువంశాలపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం సరికొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు.ఈ ఎన్నికల్లో అరకులోయ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎల్బీ. వెంకటేశ్వరరావును ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. వరుసగా ఐదోసారి ఈయనను ప్రెస్ క్లబ్ కార్యనిర్వాహక సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొని అభినందించారు.అదేవిధంగా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఆర్.రవి ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా దురియా. గోవర్ధన్,విలియం కేరి, లక్ష్మణరావు,సొన్నాయి. సోమేశ్వర రావు,సహ ఉపాధ్యాక్షులుగా కొల్లా.రమేష్ బాబు,షేక్ అబ్దుల్ రహమాన్, సంయుక్త కార్యదర్శులుగా ఎం.కృష్ణ బాబు,శ్రీను,సహ కార దర్శులుగా దురియా.ప్రశాంత్, కాపుగంటి.హరిబాబు,ప్రధాన కోశాధికారిగా అనిల్, సహాయ కోశాధికారిగా ఓలేసి. సంజీవరావు ఎన్నికయ్యారు. ఈ నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గంలో అరకులోయ, అనంతగిరి,డుంబ్రిగుడ మండలాలకు చెందిన విలేకరులంతా కార్యనిర్వాహక సభ్యులుగా వ్యవహరిస్తారు. అనంతరం ఏపీడబ్ల్యూజే పలు జిల్లా సీనియర్ నాయకులకు అరకులోయ ప్రెస్ క్లబ్ పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించింది.అదేవిధంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శి,ఉపాధ్యక్షులు,సహ ఉపాధ్యక్షులు,సంయుక్త,సహకార్యదర్శులు, కోశాధికారులకు జిల్లాల నాయకులు,సభ్యులు సంయుక్తంగా సత్కరించారు. అనంతరం ఏపీడబ్ల్యూజే నాయకులు సి.హెచ్. బి.ఎల్. స్వామి, బి.నాగరాజు,కె. ప్రభుదాస్ మాట్లాడుతూ అరకులోయ ప్రెస్ క్లబ్ కు పలు సూచనలు చేశారు.

# విశాఖ ఉక్కు కార్మికుల పోరుకు పార్వర్డ్ బ్లాక్ మద్దతు...




**విశాఖపట్నం, మే 21, మేజర్‌న్యూస్:** విశాఖ ఉక్కు లో సమ్మె చేస్తున్న కార్మికులకు, కార్మిక సంఘాలకు ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి,వి, సుందర రామరాజు సంఘీభావం ప్రకటించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ రక్షణకు మే 20 నుండి నిరవధిక సమ్మెకు దిగుతున్న కార్మిక సంఘాలకు కార్మిక సంఘాలకు అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తున్నట్లు తెలిపారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ రూపాల్లో తన ప్రయత్నాలను కొనసాగిస్తున్నదని, అందులో భాగంగానే కాంట్రాక్టు కార్మికులను 3 వేల మందిని తొలగించటం అని ఆరోపించారు. రెండవ దఫాలో ఇప్పుడు 2,600 మందిని తొలగించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, పర్మినెంటు కార్మికులను 1,400 మందికి పరిమితం చేయటం, 8 నెలల నుండి కార్మికులకు సగం జీతాలే చెల్లిస్తూ పరిశ్రమను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ సొంత ఆస్తులుగా భావించి శాసనాలు చేస్తున్నాయని, ప్రజలకు జవాబుదారీతనం లేని పరిపాలన, ప్రజల ఆస్తులకు ట్రస్టీలుగా ఉండాల్సినటువంటి ప్రజాప్రతినిధులు, వ్యాపార వర్గాలకు బానిసలుగా మారి ప్రభుత్వ రంగ పరిశ్రమలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఉక్కు ఫ్యాక్టరీ కి సంబంధించిన ముడి సరుకు అందుబాటులో లేకుండా చేస్తూ, ఉత్పత్తిని దెబ్బతీసే విధంగా చర్యలు చేపట్టడం, ఎన్నికలకు ముందు వాగ్దానాలు ఎన్నికలు అయిన తర్వాత ప్రైవేట్ వ్యక్తులకు కారు చౌకగా ఫ్యాక్టరీని అంటగట్టే ప్రయత్నం కొనసాగుతూనే ఉందని ఫార్వర్డ్ బ్లాక్ ఆరోపించింది. కార్మిక సంఘాలు, అధికారంలో లేని పార్టీలు పూర్తికాలం కార్యాచరణతో పనిచేస్తున్నప్పటికీ, కార్మికుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో నిరసనలు, ఆందోళనల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం 11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించి చేతులు దులుపుకోవడం తప్ప, ఫ్యాక్టరీ కి సంబంధించిన బకాయిలు ఉన్నాయని నెపంతో 9,346 కోట్లు తిరిగి వారి కోటాలను జమ చేసుకున్నారని తెలిపారు. ఇటువంటి చర్యలు ఈ రాష్ట్రంలో పారిశ్రామికీకరణకు కార్మికులకు ప్రభుత్వానికి మధ్య వైరుధ్యాలు సృష్టించే విధంగానే ఉన్నాయని, ఎన్నో సంక్షేమ పథకాలు ఆశచూపి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు, కార్మికుల వృత్తి భద్రతకు ముప్పు వాటిలో విధంగా 100 సంవత్సరాలుగా వస్తున్న కార్మిక చట్టాలు నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. భద్రత లేని ఔట్సోర్సింగ్ విధానాన్ని కూడా పాటించకుండా కార్మికుల జీవితాలను అయోమయం పాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పారిశ్రామిక, అభివృద్ధి చెందాల్సిన విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీని నిర్వీర్యం చేయటాన్ని కార్మికు లోకం నిరసిస్తున్నారు. శాశ్వత పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవలసిన పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. విశాఖ ఉక్కు! ఆంధ్రుల హక్కు! కు ఎటువంటి భంగం వాటిలిన చరిత్ర గుణపాఠం పాలకులకు తప్పదని, ఫార్వర్డ్ బ్లాక్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ హెచ్చరించింది.